ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
గుంటూరు జిల్లా వార్తలు
సోమవారం 1 జనవరి 2024







# న్యూ.. జోష్

- యువత సందడే సందడి
- నూతన సంవత్సరానికి ఘన స్వాగతం
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు.. ఆలయాల్లో పూజలు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి న్యూ జోష్ నెలకొంది. యువత కేరింతలు.. సంబరాలు.. కేక్ కటింగ్‌లు.. బాణసంచా కాలుస్తూ సందడి చేసింది. పల్లె పట్టణం అన్న తేడా లేకుండా జిల్లా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరానికి జిల్లావాసులు ఘనంగా స్వాగతం పలికారు. గత సంవత్సర తీపి, చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కొత్త సంవత్సరం అంతా ఆనందంగా గడిచిపోవాలని ఆకాంక్షించారు. కేక్‌లు కట్ చేసి.. మిఠాయిలు పంచుకుంటూ పరస్పరం న్యూ ఇయర్ విషెస్ చెప్పుకున్నారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. మహిళలు రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. చర్చిలు, వ్యాపార, విద్యాసంస్థలను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఎక్కడికక్కడ అందంగా అలంకరించిన పుష్పగుచ్ఛాలు, తాత్కాలికంగా వెలిసిన స్వీట్స్, కేక్‌ల దుకాణాలతో జిల్లాలోని గుంటూరు, తెనాలి, మంగళగిరి తదితర పట్టణాలతోపాటు మండల కేంద్రాలు కళకళలాడాయి. కొనుగోలుదారులతో స్వీట్స్ షాపులు, బేకరీలు కిటకిటలాడాయి. కేక్‌ల కొనుగోలుకు బంపర్ ఆఫర్లు ఇచ్చారు. రెస్టారెంట్లలో కూడా ఆఫర్లు ఇచ్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రోడ్లపై సందడి చేశారు. కొత్త సంవత్సర వేడుకలు శృతి మించకుండా ఉండేందుకు పోలీసులు ఎక్కడికక్కడ పికెట్‌లు ఏర్పాటు చేసి బైక్‌లపై హల్‌చల్ చేసేవారిని అడ్డుకున్నారు. ఇక అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలకు ప్రభుత్వమే అవకాశం కల్పించడంతో జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల మద్యం ఏరులై పారింది.









# అదరం.. బెదరం..

- అంగన్‌వాడీల ఆందోళనలు ఉధృతం
- తగ్గేదేలే అంటున్న మున్సిపల్ కార్మికులు
- 12వ రోజుకు సమగ్ర శిక్షా అభియాన్ సమ్మె




తాడేపల్లి టౌన్: అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

గుంటూరు, డిసెంబరు 31: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్షా అభియాన్ ఆందోళనలు ఉధృతంగా సాగుతున్నాయి. అంగన్‌వాడీల సమ్మె ఆదివారం 20వ రోజు కొనసాగింది. నరసరావుపేటలో ఒకవైపు అంగన్‌వాడీలు, మరోవైపు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది. సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె 12వ చేరింది. మున్సిపల్ కార్మికులు సమ్మెను ఉధృతం చేశారు. ప్రైవేట్ వర్కర్లతో పారిశుధ్య పనులు చేపట్టేందుకు పురపాలకులు చేపట్టిన చర్యలను కార్మికులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. నరసరావుపేటలో పోలీసులు బందోబస్తుతో పారిశుధ్య పనులను అడ్డుకున్నారు. కార్మికులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. అధికారుల చర్యలను నిరసిస్తూ వాటర్‌ట్యాంక్ ఎక్కడంతో కమిషనర్ రామ్మోహనరావు కార్మికులతో చర్చలు జరిపారు. వారి డిమాండ్లను కమిషనర్ ఆమోదించడంతో వాటర్ ట్యాంక్‌పై నుంచి కార్మికులు కిందకు దిగి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.



కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న సమ్మెలో భాగంగా కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు














# వైసీపీని.. వీడుతున్నారు

- వేమూరులో అసమ్మతి జ్వాలలు
- ద్వితీయ శ్రేణి నేతల రాజీనామాల బాట
- తెరపైకి వస్తున్న మంత్రి నాగార్జున బాధితులు
- మేరుగ ఇబ్బంది పెట్టారని రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాజీనామా
- మూడు గ్రామాలకు చెందిన నాయకులూ మురళీకృష్ణ బాటలో

బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సమీపిస్తున్నాయి.. ఈ తరుణంలో నేతలు గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలి.. కాని అధికార వైసీపీలో అసమ్మతి జ్వాలలు రగులుతున్నాయి. ప్రధానంగా వేమూరు నియోజకవర్గంలో తాజాగా పలువురు రాజీనామాల బాట పట్టడంతో వైసీపీలో కలకలం రేగింది. ఇప్పటికే ప్రజల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకతను తప్పించుకోవడానికి వేమూరు ఎమ్మెల్యే, మంత్రి మేరుగ నాగార్జున ప్రకాశం జిల్లా కొండపికి మారిన సంగతి తెలిసిందే. అయినా మంత్రిపైన అసమ్మతి జ్వాలలు రగులుతూనే ఉన్నాయి. నాలుగున్నరేళ్లలో ఆయన పెట్టిన ఇబ్బందులకు బాధితులుగా మిగలామంటూ అధికార పార్టీకి చెందిన వారే ఒక్కొక్కరిగా తెరమీదకు వస్తున్నారు. వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేమూరికి చెందిన మురళీకృష్ణ ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతో పాటు నియోజకవర్గం పరిధిలోని బలిజేపల్లి, వరాహపురం, అబ్బనగూడవల్లి గ్రామాలకు చెందిన నాయకులు కూడా పార్టీని వీడటం చర్చకు దారితీసింది. ఈ సందర్భంగా మంత్రి లక్ష్యంగా మురళీకృష్ణ పలు విమర్శలను ఎక్కుపెట్టారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఇబ్బంది పెడుతూ, పనిచేయని వ్యక్తులను పార్టీలోనికి ఆహ్వానించి అందలం ఎక్కించారని మంత్రిపై మండిపడ్డారు. పదేళ్లుగా వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డానని, కానీ తనకు అవమానాలు మాత్రమే మిగిలాయని వాపోయారు. అభివృద్ధి లేని చోట తాము ఉండకూడదన్న నిర్ణయానికి వచ్చి రాజీనామాలు చేస్తున్నామని మురళీకృష్ణ ప్రకటించారు. మంత్రి వ్యవహారశైలితో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, భరించలేకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీని వీడిన వారిలో మురళీకృష్ణతో పాటు నాయకులు కస్తూరి బాబురావు, పంచాయతీ వార్డు సభ్యులు వల్లభాపురం లీలాకృష్ణ, లావు బోసు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, చిలక రాజేశ్‌రాంబాబు తదితరులు ఉన్నారు.

**మంత్రి తీరుపై ఆగ్రహం..**

మంత్రి చేసిన తప్పిదాలు సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించిన ఉదంతాలు కోకొల్లలుగా ఉండటంతో ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఆగ్రహాన్ని వెళ్లగక్కుతున్నారు. దీనికి తోడు కొత్త ఇన్‌ఛార్జిగా నియమితుడైన వరికూటి అశోక్‌బాబుకు సైతం శ్రేణుల నుంచి మద్దతు లభించడం లేదు. రాబోయే రోజుల్లో ఈ రాజీనామాల పర్వం ఊపందుకుని అసమ్మతి జ్వాలలు మరింతగా ఎగిసిపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**దేవినేని ఫ్లెక్సీల కలకలం**

భట్టిప్రోలు మండలం వరికూటివారిపాలెంలో ఆదివారం దేవినేని మల్లికార్జునరావు ఫొటోతో వెలిసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టించాయి. రేపల్లె మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బుడా(బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్‌గా వ్యవహరిస్తున్న వైసీపీ నేత దేవినేని మల్లికార్జునరావు ఫొటోలతో వేసిన టీడీపీ ఫ్లెక్సీలు సంచలనమైంది. మాజీ ఎమ్మెల్యే దేవినేనికి వేమూరి నియోజకవర్గంలో గణనీయంగా ఓట్లు ప్రభావితం చేయగల నేతగా పేరుంది. 2019 ఎన్నికల్లో మంత్రి మేరుగ గెలవడానికి ప్రధాన కారణం కూడా ఆయనేనన్న చర్చ ఉంది. ప్రస్తుతం టీడీపీ ఫ్లెక్సీల్లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఫొటోల సరసన దేవినేని ఫొటో ఉండటం, రాబోయే రోజుల్లో రాజకీయంగా ఆయన అడుగులు కూడా టీడీపీ వైపేనన్న చర్చ నడుస్తోంది. మాజీ ఎమ్మెల్యే దేవినేనికి ఎంపీ మోపీదేవికి మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి.

## మూడు రోజుల పాటు ధర్మవరం ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నిత్యం గుంటూరు మీదగా రాకపోకలు సాగించే మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలుని మూడు రోజులపాటు దారి మళ్లిస్తున్నట్లు గుంటూరు డీఆర్ఎం ఎం రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెం.17215 మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌ని జగ్గంబొట్ల కృష్ణాపురం-గిద్దలూరు మధ్యన ఎన్ఐ వర్కులు కారణంగా జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు గుంటూరు మీదగా కాకుండా తెనాలి-రేణిగుంట, పాకాల, మదనపల్లె మీదగా నడపడం జరుగుతుందన్నారు. అలానే నెం.17215 ధర్మవరం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ని జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు మదనపల్లె-పాకాల-రేణిగుంట-తెనాలి-విజయవాడ మీదగా మళ్లిస్తామన్నారు. ఈ మార్పులను ప్రయాణీకులు గమనించి రైల్వేకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు మీదగా శ్రీకాకుళం రోడ్, వికారాబాద్‌కు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ సెలవుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా శ్రీకాకుళం రోడ్డు, వికారాబాద్‌లకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే వర్గాలు తెలిపాయి. నెంబరు. 08547 శ్రీకాకుళం రోడ్డు - వికారాబాద్ రైలు జనవరి 12, 19, 26(శుక్రవారం) తేదీల్లో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.30కి గుంటూరు, 2.43కి సత్తెనపల్లి, శనివారం ఉదయం 6.40కి సికింద్రాబాద్, 9 గంటలకు వికారాబాద్ చేరుకొంటుంది. నెం.08548 వికారబాద్-శ్రీకాకుళం రోడ్డు రైలు జనవరి 13, 20, 27(శనివారం) తేదీల్లో రాత్రి 8.25 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ మీదగా అర్ధరాత్రి దాటాక 1.49కి సత్తెనపల్లి, 3.15కి గుంటూరు, ఆదివారం మధ్యాహ్నం 12.15కి శ్రీకాకుళం రోడ్డుకు చేరుకొంటుంది. ఈ రైళ్లు ఏసీ టూటైర్, త్రీటైర్, స్లీపర్, జనరల్ భోగీలతో ప్రయాణిస్తాయని రైల్వేవర్గాలు పేర్కొన్నాయి.

## నూతన సంవత్సరంలో వెలుగులు రావాలి

- మూడు ముక్కల చీకటిని తరిమి కొడతాం
- 1475వ రోజుకు చేరిన రైతుల ఆందోళన



బిల్డ్ అమరావతి అంటూ మందడం శిబిరంలో నినాదాలు రైతులు

తుళ్లూరు, డిసెంబర్ 31: నూతన సంవత్సరంలో రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులకు వెలుగు రావాలని, సీఎం జగన్‌రెడ్డి ఆడుతున్న మూడు ముక్కల చీకటిని తరిమి కొడతామని 33వేల ఎకరాలిచ్చిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 1475వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోనైనా కష్టాలు తొలగాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదలాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. మూడు రాజధానులని సీఎం జగన్‌రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. దానివలన రాష్ట్రానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రజాదరణ లేని పాలకులు ఉన్నా లేకున్నా ఒకటేనన్నారు. వైసీపీని గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఐదు కోట్ల మంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

## సైకిల్‌ను ఢీకొట్టి ద్విచక్ర వాహనదారుడి మృతి

వినుకొండటౌన్, డిసెంబరు 31: ఎదురుగా వస్తున్న సైకిల్‌ను బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని విఠంరాజుపల్లి గ్రామ సమీపంలో కోల్డ్‌స్టోరేజీ వద్ద ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం రామకృష్ణపల్లి గ్రామానికి చెందిన పగిడిపోగు బెన్నయ్య(40) శావల్యాపురం రైల్వేగ్యాంగ్‌లో పనిచేస్తూ నరసరావుపేటలో నివాసం ఉంటున్నాడు. బైక్‌పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న సైకిల్‌ను బలంగా ఢీకొనడంతో బెన్నయ్య కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంలో గాయపడిన శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామానికి చెందిన సాతులూరి నాగేశ్వరరావును 108 వాహనం ద్వారా వినుకొండ తరలించి ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు తరలించారు. బెన్నయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న రైల్వే సిబ్బంది, కుటుంబసభ్యులు వైద్యశాలకు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీప్రసాద్ తెలిపారు.

## సాగర్‌లో పర్యాటకుల సందడి



కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

విజయపురిసౌత్, డిసెంబరు 31: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ విజయపురిసౌత్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినం, నూతన సంవత్సరం వస్తుండడంతో తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా పర్యాటకులు వచ్చారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి లాంచీల్లో నాగార్జున కొండకు చేరుకున్నారు. మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్థూపం, అశ్వమేధ యజ్ఞశాల, బోధివృక్షాన్ని సందర్శించారు. అనంతరం అనుపు, ఎత్తిపోతల జలపాతం అందాలను వీక్షించారు.



# తాగండి.. తూగండి..

- అమ్మకాల పెంచేలా మద్యం పాలసీ
- ధరలు తగ్గింపు.. అందుబాటులో షాపుల ఏర్పాటు
- రెండు నెలల్లో రెండు సార్లు ధరలు తగ్గించిన ప్రభుత్వం
- నిషేధంపై మడమ తిప్పి మందుబాబులకు ప్రోత్సాహం
- నూతన సంవత్సరాది రెండు రోజులు రాత్రి 12 వరకూ మద్యం షాపులు

**తాగండి.. తూగండి.. ఖజానాను గలగలలాడించండి.. ధరలు ఎక్కువగా ఉన్నాయా అయితే తగ్గిస్తాం.. మద్యం ఎక్కడ కావాలంటే అక్కడ అందుబాటులోకి తెచ్చాం.. వైన్స్, లిక్కర్ మార్ట్‌లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేశాం.. తాగడం మాత్రం మానొద్దు. నూతన సంవత్సరం సందర్భంగా దుకాణాల వేళలు కూడా పెంచాం.. బాగా తాగండి.. మద్య నిషేధం చేస్తానని మహిళల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక వైసీపీ అధినేత జగన్ ఆ హామీని తుంగలో తొక్కారు. మద్య నిషేధం మాటను పక్కనబెట్టి మద్యం తాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉంది. అధికారం చేపట్టిన తొలి రెండేళ్లలో మద్య నిషేధం పేరుతో నానా హడావుడి చేసిన ప్రభుత్వం ఆ తర్వాత మద్యం తాగించడమే ధ్యేయమన్నట్లుగా మద్యం పాలసీ ప్రవేశపెట్టింది. మద్యం అమ్మకాలు పెంచడానికి పడరాని పాట్లు పడుతోంది.**

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మద్య నిషేధంపై మాట తప్పి, మడమ తిప్పిన విషయాన్ని పక్కనపెట్టి మందుబాబులను ప్రోత్సహిస్తోంది. మందుకు దూరమైన వారిని కూడా తిరిగి రాబట్టాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు దుకాణాలు పెంచుతూ, ధరలు తగ్గిస్తూ మందుబాబులకు ఎరవేస్తోంది. గడిచిన రెండు నెలల్లోనే రెండుసార్లు మద్యం ధరలు తగ్గించి నిషేధ లక్ష్యానికి తూట్లు పొడుస్తోంది. వైసీపీ అధికారంలోకి రావడంతోనే పేదల కష్టార్జితాన్ని కొల్లగొట్టే పనిలోపడింది. ధరలు పెంచితే మద్యం తాగడం మానేస్తారని వంక పెట్టి మందు ధరలు పెంచి కష్టజీవుల ఆదాయాలను లూటీ చేస్తోంది. రోజంతా కష్టపడి సంపాదించిన కష్టార్జితం ఇల్లాలి చేతికి వెళ్లకుండానే మద్యం షాపుల్లో జమ చేసేసుకుంది. నాలుగున్నరేళ్లుగా నిషేధంపై మాయమాటలు చెబుతున్న ప్రభుత్వం మద్యం అమ్మకాలు తగ్గినప్పుడల్లా ధరలు తగ్గించి మందుబాబులను తెగ తాగించడమే పనిగా పెట్టుకుంది. గడిచిన నాలుగున్నరేళ్లలో రెండు సార్లు మద్యం షాపులు తగ్గించి నిషేధంపై హడావుడి చేసిన ప్రభుత్వం, వాక్-ఇన్, టూరిజం స్టోర్లు, మాల్స్ పేరిట ఇప్పటికి మూడుసార్లు షాపులు పెంచి, రెండు సార్లు బార్లకు అనుమతులు ఇచ్చి, మూడుసార్లు మద్యం ధరలు తగ్గించి మందుబాబులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం తాజాగా మరోమారు మద్యం ధరలు తగ్గించి నిషేధానికి మరోమారు తూట్లు పొడించింది. అమ్మకాలే లక్ష్యంగా ప్రభుత్వం మద్యం ధరలు తగ్గిస్తూ వస్తోంది. అమ్మకాలు తగ్గినప్పుడల్లా ధరలు తగ్గించి మందుబాబులు మద్యానికి దూరమవ్వకుండా జాగ్రత్త పడుతోంది. మద్యం ధరలు భారీగా పెంచిన తొలినాళ్లలో అమ్మకాలు భారీగా తగ్గాయి. దీంతో ప్రభుత్వం నిషేధ హామీకి తూట్లు పొడిచి 2020 అక్టోబరులో మద్యం ధరలను 25 శాతం తగ్గించింది. 2021 డిసెంబరులో ధరలను మరోమారు క్రమబద్ధీకరించి టాక్సులు తగ్గించింది. తిరిగి మద్యాన్ని ఏరులై పారించింది. కష్టజీవుల ఆదాయాన్ని అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టింది. కార్తీకమాసం ప్రభావం, పండుగల నేపథ్యంలో భక్తుల మాలధారణల నేపథ్యంలో మద్యం అమ్మకాలు కొంతమేర తగ్గాయి. ఆ మాత్రం అమ్మకాలు తగ్గడం కూడా ఇష్టపడని ప్రభుత్వం ఈ నవంబరు 18న ధరలు తగ్గించింది. ధరల క్రమబద్ధీకరణ పేరుతో నాశిరకం బ్రాండ్ల ధరలు తగ్గించి, బ్రాండెడ్ మద్యం ధరలను మాత్రం భారీగా పెంచారు. నాశిరకం మద్యం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుండడంతో అమ్మకాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. దీంతో ప్రభుత్వం 40 రోజుల వ్యవధిలోనే మరోమారు మద్యం ధరలు తగ్గించింది. ధరల సవరణ పేరుతో 15 రకాలు స్కాచ్, విస్కీల ధరలను మదింపు చేసిన ప్రభుత్వం ఒకటి రెండు బ్రాండ్లకు ధరలను పెంచి, మిగిలిన అన్ని బ్రాండ్లకు ధరలు భారీగా పెంచింది. దీంతో మద్య నిషేధంపై తనకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేల్చి చెప్పింది. మద్య నిషేధం చేసే ఓట్లడుగుతానని గత ఎన్నికల ప్రచారంలో మైకుల్లో హోరెత్తించిన ముఖ్యమంత్రి ప్రజలు ఆ మాట మర్చిపోయారన్న ప్రగాఢ విశ్వాసంతో నిషేధం చేయకుండానే ఓట్లడిగేందుకు ప్రజల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**రాత్రి 12 వరకూ మద్యం షాపులు**

ప్రజలను తాగించడమే లక్ష్యంగా పెట్టు కున్న ప్రభుత్వం కొత్త సంవత్సర వేడు కలను స ద్వినియోగం చేసు కునే పనిలో పడింది. మద్య నిషే ధం సంగతేమోగాని కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యా న్ని పారించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లుచేసింది. డి సెంబరు 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12 గంటల వరకూ చర్యలు తీసుకుంది. ఆ మేరకు షాపులు తెరి చి ఉంచేందుకు మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారు లు ఆదేశాలు జారీచేశారు. మద్యం, బీరు కొర త రాకుండా ముందు గానే షాపులను సరుకుతో నింపేశారు.

**మద్యం ధరల వివరాలు**

| బ్రాండు పేరు | పాత ధర | కొత్త ధర |
|---|---|---|
| కెటెల్ వన్ ఓడ్కా | 3,190 | 2,730 |
| జే అండ్ బీ రేర్ | 3,130 | 2,650 |
| జానీవాకర్స్ రెడ్‌లేబుల్ | 2,760 | 2,440 |
| బీఫ్‌ఈటర్ లండన్ జిన్ | 2,450 | 2,080 |
| అబ్సొల్యూట్ ఓడ్కా | 2,510 | 2,180 |
| అబ్సొల్యూట్ సిట్రోన్ | 2,590 | 2,240 |
| జామ్సన్ ఐరిష్ విస్కీ | 2,840 | 2,530 |
| చివాస్ రీగల్ స్కాచ్ | 4,840 | 4,780 |
| జానీవాకర్ బ్లాక్‌లేబుల్ | 4,490 | 4,950 |

**రాత్రి 12 వరకూ మద్యం షాపులు**

ప్రజలను తాగించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కొత్త సంవత్సర వేడుకలను సద్వినియోగం చేసుకునే పనిలో పడింది. మద్య నిషేధం సంగతేమోగాని కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యాన్ని పారించేందుకు అన్నివిధాలా ఏర్పాట్లుచేసింది. డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12గంటల వరకూ చర్యలు తీసుకుంది. ఆ మేరకు షాపులు తెరిచిఉంచేందుకు మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీచేశారు. మద్యం, బీరు కొరత రాకుండా ముందుగానే షాపులను సరుకుతో నింపేశారు.

## లోకేశ్ సహకారంతో చేనేత కార్మికులకు రాట్నాలు

- ఆరో విడతలో వంద మందికి పంపిణీ
- స్థానిక నేతలతో రాట్నాలు పంపిణీ చేయించిన లోకేశ్



చేనేత కార్మికులకు రాట్నాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మంగళగిరి సిటీ, డిసెంబరు 31: చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు చేనేతకు చేయూత పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చేయూతనందిస్తున్నారు. ఇప్పటికే అయిదు విడతల్లో వందలాది మంది నేత కార్మికులకు వృత్తి పరమైన పరికరాలు అందజేశారు. ఆరో విడతలో పట్టణంలోని 10, 11, 21, 22, 27 వార్డుల కు చెందిన వందమంది చేనేత మహిళలకు ఆదివారం నూలు వడికే యంత్రాలను అందజే శారు. రత్నాలచెరువులోని భావనారుషి స్వామి గుడి వద్ద టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామ ర్ల రాజు ఆధ్వర్యంలో చేనేత మహిళలకు ఈ రాట్నాలను పంపిణీ చేయించారు. ఈ సంద ర్భంగా టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన పొత్తుతో మంగళగిరిలో లోకేశ్ అత్యధిక మెజార్టీతో గెలవ బోతున్నారని చెప్పారు. అధికారంలో లేకపోయినా అన్ని వర్గాల సంక్షేమం కోసం లోకేశ్ తన సొంత ఖర్చులతో 27 సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని తెలిపారు. జగన్ అసమర్థత కారణంగా రాష్ట్రంలో 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నా రు. చంద్రబాబు హయాంలో నూలు, రంగు, రసాయనాలపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, పొదుపు నిధి, రంగుల కోసం రూ.25కోట్లు, మూలధనం కింద రూ.30కోట్లు, మరమగ్గాలకు 50శాతం రాయితీ కోసం రూ.80కోట్లు ఖర్చుచేశారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం కేవలం పదిశాతం మందికే నేతన్ననేస్తం అందిస్తూ గొప్పగా ప్రచారం చేసుకుంటోందన్నారు. రాబోయే ఎన్నికల్లో చేనేతలంతా ఐక్యంగాటీడీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, ఉపాధ్యక్షుడు కాండ్రు శ్రీనివాసరావు, నేతలు జంజనం వెంకట సుబ్బారావు, మునగపాటి వెంకటేశ్వరరావు, కారంపూడి అంకమ్మరావు, తిరుపీధుల బాపనయ్య, పడవల మహేష్, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, విన్నకోట శ్రీనివాసరావు, పందేటి తిరుపతయ్య, వాకా మాధవరావు, వి.పెదలక్ష్మయ్య, షేక్ సుభానీ, గోసాల రాఘవ, బాలాజీగుప్తా, చిలకా వెంకటేశ్వరరావు, కొత్తపేట హుస్సేన్, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను ఇంటికి పంపాలి

సత్తెనపల్లి, డిసెంబరు 31: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి పంపకపోతే రాష్ట్రానికి అధోగతేనని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం పేర్కొన్నారు. వైసీపీ మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్ అని చెప్పుకొనే జగన్, హామీలను అమలుచేయకుండా ప్రజలను మభ్య పెట్టి మోసం చేశారన్నారు. ఎన్నికల సమయంలో 730 హామీలు ఇచ్చి నవరత్నాల పేరుతో ప్రజలను నట్టేట ముంచారన్నారు. అలివికాని హామీలను ఇచ్చి నూరుశాతం హామీలను నెరవేర్చారని చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు. అసత్యాలు పలకటంలో జగన్ ఆరితేరారన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని 2022కు పూర్తి చేస్తానని చెప్పి రివర్స్ టెండర్లు పిలిచి తీరని అన్యాయం చేశారన్నారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ మోహన్‌రెడ్డి ఢిల్లీ పాలకులకు వంగి వంగి దండం పెడుతూ ఆంధ్రుల బంగారు భవిష్యత్‌ను నాశనం చేశారని మండిపడ్డారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని నిరుద్యోగులను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాలపై అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేశారన్నారు. వైసీపీ అరాచక పాలన, దుందుడుకు చర్యలను చూసి నాలుగున్నర సంవత్సరాల్లో ఒక కొత్త పరిశ్రమ కూడా రాలేదన్నారు. పైగా ఉన్నవి కూడా పక్క రాష్ట్రాలకు వెళ్ళి పోయాయన్నారు. వైసీపీ పాలకులు గంజాయి, మాదక ద్రవ్యాల మాఫియాను ప్రోత్సహిస్తూ వేలాది మంది యువకుల జీవితాలను కాల రాస్తున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా?, ఈ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెబుదామా? అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు, మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 2024లో టీడీపీ విజయం ఖాయమనే ధీమా వ్యక్తం చేశారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుని వేధిస్తున్నాడని అల్లుడి హత్య

**హత్య కేసులో నిందితుల అరెస్టు**

తెనాలి రూరల్, డిసెంబరు 31: ప్రేమించి పెళ్లి చేసుకున్న కుమార్తెతో వెట్టిచాకిరి చేయిస్తున్న అల్లుడ్ని హత్య చేసిన బంధువుల్ని పోలీసులు అరెస్టు చేశారు. తెనాలి మండలం కొలవరంలో ఈ నెల 25న జరిగిన హత్య కేసులో నిందితులను ఆదివారం రూరల్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హాజరుపరిచి కేసు వివరాలను డీఎస్పీ జనార్ధనరావు తెలిపారు. పెయింటింగ్ పని చేసే తెనాలి మండలం కొలవరానికి చెందిన గేర వాసు నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన వెన్నెలను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇటీవల వాసు తల్లికి పక్షవాతం వచ్చింది. ఈ క్రమంలో వెన్నెలను చూసేందుకు వచ్చిన తండ్రి అబ్రహం చాకిరి చేస్తున్న కూతురును చూసి అల్లుడ్ని ప్రశ్నించాడు. వాసు మామపై కోపగించుకుని తిడుతూ ఆయన్ను ఇంటి నుంచి గెంటేశాడు. ఆయన అదే గ్రామంలో ఉంటున్న బంధువు మేరి ఇంటి వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపాడు. దీంతో మేరి భర్త, వారి బంధువులు వాసు ఇంటికి వెళ్లగా వారి మధ్య ఘర్షణ జరిగింది. కత్తి, స్క్రూడ్రైవర్‌తో వాసును పొడవడంతో గాయపడిన వాసును ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అబ్రహం బంధువుల దాడిలో వాసుకు మామ వరసయ్యే తిరుపతిరావు గాయపడగా వాసు సోదరుడు గోపి పారిపోయాడు. తిరుపతిరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారించిన రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు నిందితులైన తోకల అరవింద్‌నాగరాజు, మాతంగి ప్రకాష్‌తేజ, గోళ్ల జయంత్, కంచర్ల ప్రవీణ్, కోట రవికుమార్, తోకల మేరి, తోకల ప్రసాదరావు, కొండ్రు జీవన్, కొండ్రు యేసోబులను అరెస్టు చేశారు.

## పాము కాటుకు గురై బాలుడి మృతి



దుర్గాప్రసాద్ (ఫైల్)

మంగళగిరి, డిసెంబరు 31: స్థానిక గండాలయపేటకు చెందిన పేరం దుర్గాప్రసాద్(14) అనే బాలుడు పాముకాటుకు గురై ఆదివారం మృతి చెందాడు. స్థానికులు వివరాల ప్రకారం.. సీకే హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న దుర్గాప్రసాద్ తండ్రి అర్జున్‌తోపాటు ఇటీవల భవానీ మాలదీక్షను స్వీకరించాడు. అపార్టుమెంట్‌లో వాచ్ మెన్‌గా పనిచేసే అర్జున్ ఓ గదిలో అమ్మవారి పీఠం పెట్టుకుని పూజలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అర్జున్, దుర్గాప్రసాద్‌లు శనివారం రాత్రి అమ్మవారి పీఠం ఉన్న గదిలో నిద్రించారు. ఆదివారం తెల్లవారుజామున దుర్గాప్రసాద్ కాలుపై పాము కాటు వేసింది. దీంతో బాలుడ్ని ప్రైవేటు ఆస్పత్రికి ఆ తర్వాత గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బాలుడు ఆదివారం మృతిచెందాడు.

### జగన్ భిక్షతో సత్తెనపల్లిలో
## మంత్రి అంబటి రాంబాబు పోటీ

సత్తెనపల్లి, డిసెంబరు 31: రేపల్లె నియోజకవర్గంలో పోటీ చేసే దమ్ము లేక వైఎస్ జగన్ భిక్షతో సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు పోటీ చేశారని ముప్పాళ్ళ మాజీ జెడ్పీటీసీ, వైసీపీ మాజీ మండల కన్వీనర్ ఇందూరి నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1989లో ఎమ్మెల్యే అయిన అంబటి రాంబాబు 2019 వరకు ఎమ్మెల్యే కాలేక పోయారన్నారు. అదృష్టం కొద్ది గెలిచి మంత్రి అయిన అంబటి నియోజక వర్గంలో నోటి దూలతో, వెటకారపు మాటలతో, తలతిక్క చేష్టలతో వైసీపీ కార్యకర్తల తిరస్కరణకు గురయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అంబటిని తిరస్కరిస్తున్నారన్నారు. కొంతమంది భజన బృందాన్ని వెంట వేసుకొని తిరగటం వల్లే అంబటికి ఈ గతి పట్టిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, మునిసిపల్ చైర్మన్, కో-ఆప్షన్ పదవులు, మండల కన్వీనర్ పదవులను కూడా అంబటి అమ్ముకున్నారన్నారు. అంబటికి సీటు ఇచ్చినా ఓడిపోవటం ఖాయమని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## 5 వరకు కోర్టు విధుల బహిష్కరణ

గుంటూరు, డిసెంబరు 31: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ల్యాండ్‌టైటలింగ్ యాక్ట్ రద్దు డిమాండ్‌తో ఈనెల 5 వరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించనున్నట్లు బార్ ఫెడరేషన్ చైర్మన్ కేవీకే సురేష్ తెలిపారు. విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాంబాబు పేరుతో న్యాయవాదుల సమ్మె విరమణ అని ఆదివారం ప్రభుత్వపెద్దల సొంతపత్రికలో ప్రచురితమైన కథనంలో వాస్తవం లేదన్నారు. ఇది న్యాయవాదులను తప్పుదోవ పట్టించడానికి చేసిన చర్యగా పేర్కొన్నారు. చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్, వివిధ బార్ అసోసియేషన్‌ల ప్రతినిధులు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్‌లో వచ్చే ఉత్తర్వుల మేరకు తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.80
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 114, 122, 133 |
| చికెన్ విత్ స్కిన్ | 214.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 224.00 |

# గుంటూరు సిటీ వార్తలు



## కొత్త ఏడాది రోజున రోడ్లపైనే..


● మహిళా ప్రభుత్వమంటూనే నిలువునా ముంచేశారు

● అంగన్‌వాడీలు, సిబ్బంది ఆవేదన ..20వ రోజుకు చేరిన సమ్మె

గుంటూరు(తూర్పు),డిసెంబరు31: 'మనది మహిళా ప్రభుత్వం అని చెబుతూ వచ్చిన ముఖ్యమంత్రి మమ్మల్ని మాత్రం కొత్త ఏడాది రోజున రోడ్లపై కూర్చునేలా చేశాడు' అని అంగన్‌వాడీలు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక దీక్ష ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మెశిబిరం వద్ద కబడ్డీ ఆడుతూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం సీఐటీయూ నగర తూర్పు కార్యదర్శి కే శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు టీచర్లుకాదని, కార్యకర్తలని, వారికి కాన్వెంట్ టీచర్ల కంటే ఎక్కువ వేతనం ఇస్తున్నామని మంత్రి బొత్స చెప్పటం సరికాదన్నారు. అంగన్‌వాడీలు పిల్లలకు చదువు చెప్పటంతో పాటు, వారి ఆలనా పాలనా చూడటం, గర్భిణులు, బాలింతలకు ఆహారం అందించటం వంటి సేవలు అందిస్తున్నారనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించకపోయినా ఎదురు పెట్టుబడులుపెట్టి సెంటర్లు నడుతుపున్నారని గుర్తుచేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టీ.రాధ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. తాము గొంతెమ్మ కోరికలు కోరడంలేదని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు చేస్తున్నశ్రమకి న్యాయమైన వేతనాలను మాత్రమే అడుగుతున్నామని, అయినా కూడా పట్టించుకోవడం లేదని వాపోయారు. అనివార్యంగా సమ్మెలోకి వెళ్లాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ సమ్మెలోనే ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు దీప్తి మనోజ, చిన వెంకాయమ్మ, శ్యామలా, వేదవతి, మెర్సి బాజీబి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ రోడ్డుపై కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు




కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో

### వెలుగులు నింపాలి

● ఎంపీ గల్లా జయదేవ్

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని గుంటూరు పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ ఆకాంక్షించారు. 2024 ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త లక్ష్యాలు, ఆశయాలతో ఈ ఏడాదిని ప్రారంభించాలని, రాష్ట్రాన్ని పట్టి పీడించే సమస్యలు 2024లో తొలగిపోవాలని ఆయన కోరుకున్నారు. ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు.

### దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ జరగాలి

● తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్ర జ్యోతి): 2024లో ప్రజల ఓట్లతో రాక్షస పాలన అంతం అవుతుందని తెనాలి శ్రావణ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం టీడీపీ వాణిజ్య విభాగం నేతృత్వంలో టీడీపీ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుబుసం విప్పిన కుసంస్కారంతో ప్రజలను పట్టి పీడిస్తున్న జగన్ శని ఈ ఏడాదితో విరగడై పోతుందన్నారు. కార్యక్రమానికి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పీ. వాసు అధ్యక్షత వహించగా, రాజా మాస్టారు, శివరామయ్య, రామకృష్ణారెడ్డి, గణపతి తదితరులు పాల్గొన్నారు.






## పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు మరో లింకు బస్సు

తెనాలి: పినాకిని ఎక్స్‌ప్రెస్ కోసం తెనాలి రైల్వేస్టేషన్‌కు గుంటూరు బస్టాండ్ నుంచి మరో లింకు బస్సును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే ఉదయం 4.40 గంటలకు గుంటూరు నుంచి తెనాలికి ట్రైన్ లింక్ సర్వీసు ఉంది. దీనికి ప్రయాణికుల ఆదరణతో మరో అదనపు బస్సు ఏర్పాటు చేశారు.






## హామీలు నెరవేర్చకుండా అబద్ధాలా?

● మాజీ మంత్రి ఆలపాటి


జగన్ ఇచ్చిన హామీలు విఫలమయ్యాయంటూ అంటూ కరపత్రాలు చూపుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, డిసెంబరు 31: 'ఒక్కచాన్స్ ఇవ్వండి.. మీ బిడ్డగా అండగా ఉంటా.. రాజధానిని ప్రజలను అభివృద్ధి చేస్తా. అక్కచెల్లెమలకు అన్నగా ఉంటూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తా.. నవరత్నాలు తీసుకువస్తున్నా ప్రజలందరికీ మంచిచేస్తా.. అధికారం చేపట్టిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు అండగా నిలుస్తా..' అంటూ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి నేడు అమలు చేయమంటే 95 శాతం అమలు చేశానని పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. సీఎం జగన్ నవరత్నాలు 100 శాతం అమలు చేశానని చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ ఆదివారం తెనాలి టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ఆలపాటి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఇచ్చిన వాటిల్లో 85 శాతం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. నవరత్నాలు మేనిఫెస్టోపాదయాత్ర హామీలు 85శాతం అమలు చేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. బైబుల్, ఖురాన్, భగవద్గీతల కన్నా మేనిఫెస్టో గొప్పదని జగన్ చెప్పిన మాటలు పాలనలో నీటిమూటలుగా మిగిలాయన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడిని అణగారిన వర్గాలను ఆదుకుంటామని చెప్పి మాట తప్పను మడమ తిప్పనంటూ చెప్పి కార్యాచరణలో గాలికి వదిలేశారు. అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలు, నవరత్నాల పేరుతో దోచుకోవటం జగన్‌కే సాధ్యమైంది.. జగన్ పాలనలో రాష్ట్రంలో అరాచకత్వం పెరిగిందన్నారు. ప్రజలు తాగడానికి నీరు దొరకడంలేదు కానీ మద్యం మాత్రం ఏరులైపారుతుందన్నారు. జగన్ పాలనలో ఏ ఒక్క వర్గమైన సంతోషంగా ఉందా అని ప్రశ్నించారు. ఉల్లిగడ్డకు బంగాళదుంపకు తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో ఉండటం మనం చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఎస్సీ ఎస్టీ నిధులను కూడా పక్కదోవ పట్టించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యేలను మార్చడం కాదు నువ్వే పనికి రానివాడవని ప్రజలు త్వరలో తీర్పు చెప్పబోతున్నారని అన్నారు. పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, జనసేన హరిదాసు గౌరీశంకర్ ఇరుపార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి

తెనాలి క్రైం, డిసెంబరు 31: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోతిర్మయి దంపతులు ఆదివారం సువర్చల సమేత పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, వేద పండితులు జస్టిస్ జోతిర్మయి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్.బి.శివ, ఈవో అవుతు శ్రీనివాసరెడ్డిలు స్వామివారి జ్ఞాపికను అందించారు. పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తనా బృందం సేవా సమితి సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.













## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


గాలు మార్గాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

కొల్లిపర, డిసెంబరు 31: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆదివారం కొల్లిపర సమీపంలో కృష్ణానదిలో ఏర్పాటు చేసిన గాలు మార్గాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైతులు సహకారంతో కృష్ణానదిలో గాలు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. గాలు ఏర్పాటుతో రైతులకు రవాణా ఖర్చు తగ్గుతుందన్నారు. కొల్లిపర నుంచి కృష్ణాజిల్లా వెళ్ళటానికి అతి దగ్గరగా ఉంటుందన్నారు. లంక రైతులకు కూడా ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి, నాయకులు కల్లం వీరారెడ్డి, గుదిబండి మణిరెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, గుదిబండి జనార్ధనరెడ్డి, లంక రైతులు తదితరులు పాల్గొన్నారు.







## కొత్త ఏడాది వెలుగులు నింపాలి

● ఎంపీ గల్లా జయదేవ్

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపీ గల్లా జయదేవ్ ఆకాంక్షించారు. 2024 ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కొత్త లక్ష్యాలు, ఆశయాలతో ఈ ఏడాదిని ప్రారంభించాలని, రాష్ట్రాన్ని పట్టి పీడించే సమస్యలు 2024లో తొలగిపోవాలని ఆయన కోరుకున్నారు. ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు.

## దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ జరగాలి

● తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2024లో ప్రజల ఓట్లతో రాక్షస పాలన అంతం అవుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం టీడీపీ వాణిజ్య విభాగం నేతృత్వంలో టీడీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుబుసం విప్పిన కుసంస్కారంతో ప్రజలను పట్టి పీడిస్తున్న జగన్ శని ఈ ఏడాదితో విరగడై పోతుందన్నారు. కార్యక్రమానికి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు వాసు అధ్యక్షత వహించగా, రాజామాస్టారు, శివరామయ్య, రామకృష్ణారెడ్డి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష హనుమాన్ చాలీసా

గుంటూరు: స్థానిక లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య స్కూలులో జీజేవీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో లక్ష హనుమాన్ చాలీసా పారాయణం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన చాలీసా రాత్రి 11 గంటల వరకు సాగింది. సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణం హనుమాన్ భక్తులతో నిండిపోయింది. వరుసగా పదిహేను ఏళ్లుగా చాలీసానిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్య క్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచలి శివాజీ, టీడీపీ పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బొల్లేపల్లి సత్యనారాయణ, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# మునిసిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి అర్బన్, డిసెంబరు 31: మునిసిపల్ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆలపాటి సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కరోనా సమయంలో మునిసిపల్ కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేసినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెత్తిమీద చేతులుపెట్టి ముద్దులు ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ప్రతివర్గాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో రకాల పనులు వేస్తూ ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వలేరా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకోవడం అక్రమ కేసులు బనాయించడం తప్ప మరేం సాధించేమీ లేదన్నారు. అన్నివర్గాలకు కంటకంగా మారిన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికవర్గం ధృడనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, సుంకర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి

### కార్మికుల మొర ఆలకించాలి....

ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా కార్మికుల మొర ఆలకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మునిసిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారి ఆందోళనలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు షేక్ హుస్సేన్‌వలి, ములకా శివ సాంబిరెడ్డి, బాబుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులేసి అంగన్‌వాడీల వినూత్న నిరసన

తెనాలి అర్బన్, డిసెంబరు 31: అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రోడ్డుపై ముగ్గులు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. విజయవాడ రోడ్డులో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద మార్జిన్‌లో పెద్ద త్తున ముగ్గులు వేసి డిమాండ్లను ఉదహరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు అండగా ఉంటుందని హామీఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు 20రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని, ఎన్నికల తరుణంలో కూడా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె దింపడమే మార్గమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల సంఘం నేతలు అనూరాధ, జ్యోతి, కుమారి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.


రోడ్డుపై ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు


ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## దాతల సహకారం అభినందనీయం

### మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి, మారీసుపేట డిసెంబరు 31: పట్టణంలో పేదప్రజల కోసం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం అభినదనీయం అని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌లో ఆదివారం సుంకర వెంకట సాంబశివరావు వర్ధంతి సందర్భంగా భార్య చారుమతి, కుమారుడు సుంకర భువన్, విన్ను, కుమార్తె సాహితిల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలపాటి పాల్గొని పేదలకు ఆహారం పంపిణీ చేశారు. శివాజిచౌక్‌లోని అన్న క్యాంటీన్‌లో కొత్త సత్యనారాయణ చౌదరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి రమేష్, సోమవరపు సాంబశివరావు, ముళ్ళపూడి వెంకట్, గోగినేని రమేష్, మాదల కోటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సయ్యద్ షావుల్, గుమ్మడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి సహకారం

● ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి అర్బన్, డిసెంబరు 31: పట్టణంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హామీ ఇచ్చారు. పట్టణ ఆర్యవైశ్య నూతన కమిటీ సమావేశం, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటున్నారని, వారి సంఘ అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యం అందిస్తామన్నారు. అనతరం కమిటీ అధ్యక్షుడిగా అచ్యుత సాంబశివరావు, పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సాధుప్రతాప్, దేసు శ్రీనివాసరావు, మాలేపాటి హరిప్రసాద్, గొడవర్తి సాయిహరేరామ్, పెనుగొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన మిఠాయి దుకాణాలు

# పట్టణంలో న్యూ ఇయర్ జోష్..



తెనాలి అర్బన్, డిసెంబరు 31: పట్టణంలో న్యూ ఇయర్ వేడుకలు ప్రజలు ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. పలు ప్రధాన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కేక్‌లు, స్వీట్లు అమ్మే దుకాణాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పండ్లు, పూల బొకేలు కూడా ప్రత్యేకంగా విక్రయానికి దుకాణదారులు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర వేడుకల కోసం కొనుగోలు చేసే వారితో గాంధీచౌక్, బోసురోడ్డు, మెయిన్‌రోడ్డు కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరంలో ప్రవేశించిన వెంటనే బాణాసంచా మిరుమిట్లు గొలిపాయి. యువత బైక్‌లపై పట్టణ వీధుల్లో కేరింతలు కొట్టింది. పలు ప్రాంతాల్లో ఆటలు పాటలతో గడిపి అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లు కట్ చేసి వేడుకలు ఘనంగా జరిపారు. పలు వీధులను రంగులతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ తీర్చిదిద్దారు. పట్టణంలోని పలు చర్చిలలో అర్ధరాత్రి నుంచి ప్రార్ధనలు నిర్వహించారు.

## మానవత సంస్థ డైరీ ఆవిష్కరణ


వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని సన్మానిస్తున్న సభ్యులు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల లైబ్రరీలో ఆదివారం మానవత సంస్థ సభ్యులు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. విద్యా రంగ అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత అధ్యాపకుడు తుమ్మల రంగారావు, మాస్టర్ అథ్లెటిక్స్‌లో 97 ఏళ్ల వయస్సులోనూ పాల్గొంటున్న జొన్నలగడ్డ నారాయణమూర్తి, బాలసాహిత్యవేత్త అబ్దుల్ హకీం జాని, ఆధ్యాత్మిక ప్రవచకులు నాగభైరవ గంగాపార్వతిలను సత్కరించారు. ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శారద, కళ్యాణి, ప్రసాద్, శ్రీనివాసబాబు, సోమయ్యశాస్త్రి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం


డప్పు కళాకారుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కళల కాణాచి సంస్థ సభ్యులు

తెనాలి, మారీసుపేట డిసెంబరు 31: మండల పరిదిలోని కొలకలూరు గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన డప్పు కళాకారుడు బీసిపోగు రవి కుటుంబానికి కళల కాణాచి ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ఆదివారం ఆర్థికసాయం అందించారు. ముందుగా రవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో కొండమూది రమేష్, కాణాచి సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఎన్నిక

తెనాలి అర్బన్, డిసెంబరు 31: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కవిరాజా పార్కులో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా మొవ్వా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కొలసాని వెంకటకోటయ్య, కార్యదర్శిగా ప్రసాదం పూర్ణచంద్రరావు, సంయుక్త కార్యదర్శి పుచ్చల కోటిరెడ్డి, కోశాధికారిగా ఆదినారాయణ, సభ్యులుగా ఈశ్వర్‌చంద్, రామ్మూర్తి, అజ్గర్ ఆలీ, బొబ్బా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎంఎల్ జగదీశ్వరాంబ ప్రకటించారు.


పతకాలు సాధించిన క్రీడాకారులతో కోచ్ శ్రీనివాసరావు

## తైక్వాండోలో తెనాలి క్రీడాకారుల ప్రతిభ

● ఏడుగురికి బంగారు పతకాలు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : నేషనల్ ట్రెడిషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెనాలి తైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపారు. రేపల్లెలో ఈ నెల 30న జరిగిన పోటీల్లో కేఎస్ఆర్ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు రసూల్, అభిరామ్, జ్యోతేంద్ర, సోమశేఖర్, మహిధర్, జాన్‌తేజ, దార్విక్ గోల్డ్ మెడల్స్ సాధించారు. అదిల్ అహ్మద్, జానకిరామ్, చరణ్, ఫాతిమ, సాయిఅక్షయ్, సిరాజుద్దీన్ సిల్వర్ మెడల్ సాధించగా, మరో ఎనిమిది మంది క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆదివారం స్థానిక అకాడమీలో అభినందించారు. భాస్కరుని శ్రీనివాసరావు, కొత్త రామారావు, కోచ్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శంకరుని దాతృతం అజరామరం: ఎమ్మెల్యే

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : రూ.కోట్ల విలువైన భూమిని దానం చేసిన కాకుమాను శంకరుడు దాతృతం అజరామరమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బోసురోడ్డులోని శంకరుని సత్రంలో ఆదివారం 107వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్రంలో వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు కాకుమాను శరత్‌బాబు ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 700 మందికి దుప్పట్లు పంపిణీ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన ప్రాంతంలో ఉన్న సత్రం వ్యాపార సముదాయాల ద్వారా ఎంతో మంది జీవనోపాది పొందుతున్నారని చెప్పారు. ఈవో పాన కాలరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

తెనాలి అర్బన్, డిసెంబరు 31: విరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. మారీసుపేటలోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో సంఘ అధ్యక్షుడు బ్రహ్మాచార్యుల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాకతీయ బ్యాంకు చైర్మన్ డీఎల్ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం దోహదపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది వెలినేని రాఘవయ్య, గ్రంథి చంద్రమౌళేశ్వరరావు, నాగేశ్వరరవు, దుర్గాప్రసాద్, పోతురాజు, వెంకట్, నాగార్జున పాల్గొన్నారు.

### యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ..

పట్టణంలోని ఏ-1 ఫంక్షన్ హాలులో ఆదివారం యాదవ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ సంఘ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీచైర్మన్ గడవర్తి సుబ్బయ్య, తాడిబోయిన లక్ష్మీనారాయణ, పెదబాబు, మైలా సుధీర్, అంబరీషుడు, కొత్తగొర్ల శ్రీనివాసరావు, నాగరాజు, అంకమ్మరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


సంఘ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు




## వైభవంగా నృత్య కళాభారతి వార్షికోత్సవం

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31: స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్య విజ్ఞాన్ నాట్యాచార్యులు ఎస్.బాలు, నవ్యశ్రీ నిర్వహణలో నృత్యకళాభారతి వార్షికోత్సవాలు ఆదివారం వేడుకగా జరిగాయి. కృష్ణ లీలామృతం అనే ఒక ప్రత్యేక అంశంతో పాటు అనేక అంశాలను అబ్బురపరిచే విధంగా కృష్ణుని బాల్యం నుంచి విశ్వరూపం వరకు విశేషంగా నృత్య రూపంలో ప్రదర్శించారు. మూషిక వాహన, లలిత హారతి, వినాయక కౌత్వం, చక్కనితల్లికి, శివతాండవం తదితర అంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు.

## ఆరో రోజుకు పారిశుధ్య కార్మికుల సమ్మె


నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

పొన్నూరుటౌన్, డిసెంబరు 31: మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారంతో ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ముందుకు రాకపోవటంతో సమ్మె కొనసాగించాల్సి వస్తుందన్నారు.


ముగిసిన చంద్రశేఖరస్వామి ఆర్ద్ర మహోత్సవాలు

పెదకాకాని, డిసెంబరు 31: పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో జరుగుతున్న శ్రీ చంద్రశేఖరస్వామి ఆర్ద్ర మహోత్సవాలు శనివారం తెప్పోత్సవంతో ముగిశాయి. బుధవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సమీపంలోని చెరువులో ఉభయదేవేరి సమేతుడైన చంద్రశేఖరస్వామికి అత్యంత వైభవంగా తెప్పోత్సవం జరిపించారు. భక్తులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కూరెళ్ల చంద్రశేకరప్రసాద్, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

మంగళగిరి సిటీ, డిసెంబరు 31: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. 2023ను గతంగా కాకుండా గుణ పాఠంగా స్వీకరిస్తూ కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని కోరారు. నవ వసంతంపై జన సంతకం చేద్దామంటూ పిలుపునిచ్చారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.







# వైసీపీకి ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే : నరేంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరుటౌన్, డిసెంబరు 31: రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే అది మున్సిపాలీ చెత్త బుట్టలో వేసినట్లేనని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు తుఫాన్ వల్ల పెను నష్టం జరిగిందన్నారు. మూడేళ్లుగా వరుసుగా పంటలు కోల్పోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. పంట నష్టం నమోదులో తీవ్రజాప్యం వల్ల రైతుకు అన్యాయం జరుగుతుందన్నారు. పట్టిసీమ నీరు విడుదల చేయకుండా, రైతులకు ప్రత్యామ్నాయ పంటలు సాగుకు ప్రోత్సహించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై తాము పోరాడుతుంటే వైసీపీ ప్రభుత్వం 22 కేసులు తమకు బహుమతిగా ఇచ్చిందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా రాజీ పడి వెనకడుగు వేసే పనేలేదన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి శ్యాండ్ మైనింగ్ సంక్షేమ పథకాల పేరుతో దోపిడీకి పాల్పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని దోచుకోవడంలో సీఎంతో పోటీ పడుతున్నారన్నారు. నాడు - నేడు పనుల డొల్లతనంగా ఉన్నాయని తెలిపారు. బైజూస్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఈడీ నోటీసులు ఇస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం వందల కోట్లు ఆ కంపెనీకి దోచిపెట్టిందని ఆరోపించారు. అలాగే టిడ్కో ఇళ్ల పట్టణంలో, రోడ్డు విస్తరణ వంటి అంశాలపై పోరాటం చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెప్పట్టిన ప్రతి పథకం అవినీతి అక్రమాలమయం అన్నారు. సహజవనరులను రాష్ట్రంలో వైసీపీ పెద్దలు దోచుకుంటుంటే పొన్నూరులో గ్రావెల్ మైనింగ్ పేరుతో ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దోచుకు తిన్నారని ధ్వజమెత్తారు.

ఏ పని చేయాలన్నా ఆయనకు కప్పం చెల్లించాల్సిందేనన్నారు. గంజాయి, పేకాట, కోతముక్క నిర్వహణలోనూ వైసీపీ నాయకులే ఉన్నారని విమర్శించారు. పోలీసులు పేకాట నిర్వాహకుల నుంచి కమీషన్లు దండుకోవటం దారుణమన్నారు. తాము దిగిపోయే నాటికి నియోజకవర్గంలో 33 వేల పెన్షన్లు ఉంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో 7 వేల పెన్షన్లు తొలగించి 10 వేల పెన్షన్లు ఇచ్చారన్నారు. సాక్షి భవనారాయణ స్వామి ఆలయ భూములు కొట్టేయడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కుంభాభిషేకం పేరుతో ప్రజల నుంచి నిధులు వసూలకు దేవదాయ శాఖ అనుమతి లేదన్నారు. చేబ్రోలు బకింగ్‌హాం కెనాల్ కేంద్ర జల రవాణా పథకంలో ఉంటే జలవనరుల శాఖ అనుమతి లేకుండా డిజైన్ అప్రూవల్ కాకుండా వంతెన నిర్మిస్తున్నారని ఆరోపించారు.
















## స్కౌట్స్‌కు సబ్బినేని సేవలు మరువలేనివి


సబ్బినేని వెంకటరామయ్యకు నివాళి అర్పిస్తున్న స్కౌట్స్ నిర్వాహకులు

పొన్నూరుటౌన్, డిసెంబరు 31: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు సబ్బినేని వెంకట రామయ్య అందించిన సేవలు మరువలేనివని ఆ సంస్థ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ తాటి నరేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కౌట్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్‌గా వ్యవహరించిన సబ్బినేని వెంకటరామయ్య సంతాప సభ జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీనివాసరావు, గైడ్ కెప్టెన్ ఉమాదేవి, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రంగా 'యూటీఎఫ్'

గుంటూరు(విద్య): ఉపాధ్యాయ సమస్యల పరి ష్కారం, హక్కుల సాధనకు యూటీఎఫ్ ఉద్యమ కేంద్రంగా నిలిచిందని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటే శ్వర్లు తెలిపారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మరింత ఉధృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబరు 31: 2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మండలంలోని వివిధ దేవాలయాల్లో ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, అత్తోట, దావులూరు గ్రామాల్లోని దేవాలయాల్లో, సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## 20వ రోజుకు చేరిన అంగన్‌వాడీ దీక్షలు


దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పొన్నూరుటౌన్, డిసెంబరు 31: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్షలు ఆదివారం 20వ రోజుకు చేరుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద శిబిరంలో అంగన్‌వాడీల దీక్షలకు పలువురు పట్టణ ప్రముఖులు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు.

● కొల్లిపర: ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు ఆట, పాటలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. శివసాంబిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్, అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు నిర్మలజ్యోతి, సీతమ్మ, డి.శివపార్వతి, ఆదిలక్ష్మి, జి.స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవిలత పాల్గొన్నారు.



















## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు


టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలను అభినందిస్తున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

చేబ్రోలు, డిసెంబరు 31: చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ముప్పూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీలో చేరారు. చేబ్రోలు టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ శ్రీనివాస్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొత్తరెడ్డిపాలేనికి చెందిన గోడుగుమూడి సురేష్, ముప్పూరి రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, కొల్ల ఆనంద్, బొమ్మిశెట్టి కొండ, మాదాల రాజు తదితర 18 కుటుంబాల వారు టీడీపీలో చేరారు.

### పొన్నూరులో కోలాహలం

పొన్నూరుటౌన్: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పొన్నూరులో ఆదివారం సందడి నెలకొంది. పొన్నూరులో కేక్‌ల విక్రయాల స్టాళ్లు, బిర్యానీ హోటళ్ల వద్ద కోలాహలం నెలకొంది. అర్ధరాత్రి 12 గంటలకు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వేడుకలు చేశారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కేక్‌ను కట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పట్టణంలో రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణతో పట్టణం నూతన శోభను సంతరించుకుంది. పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.













## ప్రజాయుద్ధం న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుళ్లూరు డిసెంబరు 31: అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాల కోటయ్య రూపొందించిన ప్రజా యుద్ధం క్యాలెండర్‌ను తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో పలువురు రైతు జేఏసీ నాయకులు, బాల బాలికలతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రాజధాని పరిరక్షణ సమితి నాయకులు బెల్లంకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బాలకోటయ్య మాట్లాడు తూ 55 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నా రు. అన్ని సామాజిక వర్గాలు రోడ్లపైకి వచ్చారని చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసంతోనే ముఖ్యమంత్రి జగన్‌మ్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధ్వంసం కూడా మొదలైందన్నారు. మూడు రాజధానుల మూర్ఖపు పట్టుదల కారణంగా వైసీపీలో ముసలం పుట్టిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఆ పార్టీని వీడుతున్నారన్నారు.ప్రభుత్వ వ్యతిరేకతను సమర్థవంతంగా వినియోగించుకొని ప్రతిపక్ష పార్టీలు పోరాడాలని సూచించారు.

ఉద్యమ శక్తులను గౌరవించి అసెంబ్లికి పంపాలన్నారు. పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాల కృష్ణ మాట్లాడుతూ తాను అమరావతికి మద్దతు పలికానని బీజేపీ సస్పెండ్ చేసిందన్నారు. ఆ తరువాత బీజేపీ అమరావతికి మద్దతునిచ్చిందన్నారు. రాజధాని రైతుల పోరాటం మరువలేనిదన్నారు. మహిళలు పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. అమరావతి ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్ పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ, రాజధాని ఉద్యమం ఇంతటితో ఆగలేదన్నా రు. రేపటి నుంచి భవిష్యత్తు కార్యచరణతో ముందుకు వెళుతుందన్నారు రాబోవు ఎన్నికల్లో అమరావతి సత్తా చూపిస్తామని చెప్పారు.















# గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



తాడేపల్లిలో సమస్యలు పరిష్కరించాలని కొంగుచాచి అడుగుతున్న అంగన్‌వాడీలు



వెంకటపాలెంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న రైతు జేఏసీ నేతలు పువ్వాడ సుధాకరరావు

మంగళగిరి సిటీ, డిసెంబరు 31: సమస్యల పరిష్కారం కోరుతూ మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. సీఎం జగన్ మాట ఇచ్చి తప్పారని, సమ్మెకు దిగి 20రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం దుర్మార్గమని అన్నారు. సమస్యలు పరిషరించే వరకు ఆందోళనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు వినీలా, రుక్మిణి, తిరుపతమ్మ, సుహాసిని, మేరీ తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లి, డిసెంబరు 31:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నులకపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సమ్మె చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు కొంగుపట్టి ముఖ్యమంత్రిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు వేముల దుర్గారావు, సరళ, తబిత, కిరణ్మయి, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, ఫాతిమ, శోభ, వరలక్ష్మి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

**పెదనందిపాడు, డిసెంబరు 31:** ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ఎన్నో ఇబ్బందులు అని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో శిబిరం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కబడ్డీ ఆడుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఓట్లు కావాలి కానీ తమ సమస్యలు పట్టావా అంటూ ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు శ్రీదేవి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీలను మోసం చేసిన జగన్

తుళ్లూరు: డిసెంబరు 31: అంగన్‌వాడీల సమస్యలను తీరుస్తానని ఎలక్షన్ ముందు జగన్‌రెడ్డి మాయ మాటలు చెప్పాడని రైతు జేఏసీ నేత పువ్వాడ సుధాకర్ అన్నారు. ఆదివారం తమ న్యాయమైన సమస్యలు తీర్చాలని వెంకటపాలెంలో నిరవధిక సమ్మెచేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్న అదనంగా వేతనం ఇస్తామని చెప్పిన సీఎం జగన్ మాట తప్పాడన్నారు. నాలుగు సంవత్సరాలు మాయ మాటలు చెప్పారన్నారు. అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు గుర్రం జయకృష్ణ, కంచర్ల గాంధీ, సాంబిరెడ్డి, పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఫిరంగిపురం, డిసెంబరు 31:** అంగన్‌వాడీలను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. ఆదివారం ఫిరంగిపురంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్‌వాడీల దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానని వైఎస్ జగన్ చెప్పిన ఎన్నికల హామీ నెరవేర్చలేక పోయారని ఆయన విమర్శించారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ నాయకులు టీ విజయకుమారి, రజిని, నంగేశ్వరి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పెదనందిపాడు దీక్ష శిబిరం వద్దే కబడ్డీ ఆడుతూ నిరసన



ఫిరంగిపురంలో అంగన్‌వాడీ నిరసన శిబిరంలో మాట్లాడుతున్న టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్










రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ కోసం సమర్ధవంతమైన
పరిపాలన దక్షత కలిగిన రాజనీతిజ్ఞుడు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కావాలి..
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
2024
HAPPY NEW YEAR
ఆత్మీయత,
సామరస్యం పంచే శుభాకాంక్ష....
ప్రతి ఒక్కరి జీవితాలలో
వెలుగులు నింపాలని ఆకాంక్ష...
కొత్త ఆశలు, అవకాశాలు,
సరికొత్త ఆనందాలతో
మీ జీవితాలలో వెలుగులు
నింపాలని కోరుకుంటూ....
తెలుగుదేశం - జనసేన
కుటుంబ సభ్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలియజేస్తూ....
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
మాజీ ముఖ్యమంత్రివర్యులు, టిడిపి జాతీయ అధ్యక్షులు
శ్రీ మాడా సుబ్రహ్మణ్యం గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,
నల్లమోతువారిపాలెం గ్రామ సర్పంచ్, బాపట్ల నియోజకవర్గం
మాడా యువసేన
బాపట్ల

## న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

మంగళగిరి సిటీ, డిసెంబరు 31: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. 2023ను గతంగా కాకుండా గుణ పాఠంగా స్వీకరిస్తూ కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని కోరారు. నవ వసంతంపై జన సంతకం చేద్దామంటూ పిలుపునిచ్చారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.




# ఆరో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

మంగళగిరి, డిసెంబరు 31: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యాన రాజధాని ప్రాంతంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె ఆదివా రం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం నేత లు సంఘీభావం తెలిపారు. యూనియన్ రాజధాని ప్రాంతం గౌరవాధ్యక్షు డు ఎం రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె ఆరో రోజుకు చేరిన ప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించక పోవడంతో రోడ్ల వెంబడి చెత్తా చెదారం పేరుకుపోయి పారిశుధ్య సమస్య తీవ్రరూపం దాల్చిందని చెప్పారు. ప్రజారోగ్యానికి ఎలాంటి అసౌకర్యం కలిగినా అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చ రించారు. విలీన గ్రామాల్లో మున్సిపల్ కార్మి కులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయా లని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం నేతలు ఆలా శివాజీ, నల్లబోతుల సుబ్బారావు, చొప్పవరపు గోపి, ఆలా సాంబయ్య, శ్రీను, అంకం వినయ్ తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. యూనియన్ నేతలు టీ బాబు, కే కోటేశ్వరి, టీ ఆదిలక్ష్మీ, సుజాత, విశ్రాం తమ్మ, శ్రీను, దుర్గా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మంగళ గిరి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాన్ని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ బాలకృష్ణ, సీఐటీయూ నేతలు ఎస్ఎస్ చెంగయ్య, కే ఏసు, ఎస్ నాగేశ్వరరావు, అంజిబాబు, పీ శంకరరావు తదితరులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు.


సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

### మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31: మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాల్లో ఉన్న కార్మికులు సమ్మె చేసి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యా లయం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. అనంతరం నేతాజీ సెంటర్ వర కు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, కొట్టే కరుణాకర్, శౌరి బర్త్రాలోం, వెంగమ్మ, కొండయ్య, కామాక్షి, రాంబాబు, సతీష్, నాని, ఏఐటీయూసీ నేత తుడిమిల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ

దుగ్గిరాల, డిసెంబరు 31: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో చిరువ్యాపారులకు తోపుడుబండ్లను ఆదివారం అందించారు.


తుమ్మపూడిలో చిరువ్యాపారులకు నారా లోకేశ్ పంపిన తోపుడుబండ్లను పంపిణీ చేస్తున్న పోతినేని శ్రీనివాసరావు, కేసంనేని శ్రీఅనిత తదితరులు

మండలగ్రామం తుమ్మపూడిలో చిరువ్యాపారులు ఆర్థిక ఇబ్బందులతో తోపు డు బండ్లు కొనలేక అవస్థలు పడుతున్నామని, స్థానిక నాయకుల ద్వారా నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేశ్ చిరువ్యాపారుల కుటుం బాల్లో ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచాలంటూ, తమవంతు సహకారం అం దించాలనే లక్ష్యంతో తోపుడు బండ్లను పంపినందుకుగానూ షేక్ అమీర్, తోటకూర సాంబయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యువతకు క్రికెట్‌కిట్‌ను అందించారు. గుంటూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల తె.దే.పా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి, మాజీసర్పంచ్ నర్రా శ్రీనివాసరావు, మండల ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి బుస్సా నాగరాజు, మైనార్టీసెల్ అధ్యక్షుడు జలాలుద్దీన్, షేక్ ఖాదర్‌బాషా, కొమర వీరప్రసాద్, హసన్‌బేగ్, ఇస్మాయిల్, నాగూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాయుద్ధం న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుళ్లూరు డిసెంబరు 31: అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య రూపొందించిన ప్రజా యుద్ధం క్యాలెండర్‌ను తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో పలువురు రైతు జేఏసీ నాయకులు, బాల బాలికలతో ఆవిష్క రింపజేశారు. ఈ సందర్భంగా రాజధాని పరిరక్షణ సమితి నాయకులు బెల్లం కొండ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బాలకోటయ్య మాట్లాడు తూ 55 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నా రు. అన్ని సామాజిక వర్గాలు రోడ్లపైకి వచ్చారని చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధ్వంసం కూడా మొదలైందన్నారు. మూడు రాజధానుల మూర్ఖపు పట్టు దల కారణంగా వైసీపీలో ముసలం పుట్టిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఆ పార్టీని వీడుతున్నారన్నారు.ప్రభుత్వ వ్యతిరేకతను సమర్థవంతంగా విని యోగించుకొని ప్రతిపక్ష పార్టీలు పోరాడాలని సూచించారు. ఉద్యమ శక్తు లను గౌరవించి అసెంబ్లీకి పంపాలన్నారు. పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాల కృష్ణ మాట్లాడుతూ తాను అమరావతికి మద్దతు పలికానని బీజేపీ సస్పెండ్ చేసిందన్నారు. ఆ తరువాత బీజేపీ అమరావతికి మద్దతునిచ్చింద న్నారు. రాజధాని రైతుల పోరాటం మరువలేనిదన్నారు. మహిళలు పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. అమరావతి ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్ పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ, రాజధాని ఉద్యమం ఇంతటితో ఆగలేదన్నా రు. రేపటి నుంచి భవిషత్తు కార్యచరణతో ముందుకు వెళుతుందన్నారు రాబోవు ఎన్నికల్లో అమరావతి సత్తా చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నవతరం పార్టీ అధ్యక్షుడు రావుల సుబ్రమణ్యం జనసేన పార్టీ నాయకు లు ఎర్రగోపు నాగరాజు, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి వేములపల్లి విఠల్, రైతు సమాఖ్య నాయకులు కల్లెం రాజశేఖర్‌రెడ్డి, ఆకుల ఉమామహేశ్వరరావు, కాటా అప్పారావు, గోవిందమ్మ, నార్ల రాజేష్ తదతరులు పాల్గొన్నారు.


రైతు ధర్నా శిబిరంలో ప్రజా యుద్ధం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పోతుల బాలకోటయ్య , జేఏసీ నేతలు, బాల బాలికలు

### తైక్వాండోలో తెనాలి క్రీడాకారుల ప్రతిభ.. ఏడుగురికి బంగారు పతకాలు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : నేషనల్ ట్రెడిషనల్ తైక్వాండో చాంపియ న్‌షిప్ పోటీల్లో తెనాలి తైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపారు. రేపల్లెలో ఈ నెల 30న జరిగిన పోటీల్లో కేఎస్ఆర్ అకాడమీలో శిక్షణ పొం దిన క్రీడాకారులు రసూల్, అభిరామ్, జ్యోతేంద్ర, సోమశేఖర్, మహిధర్, జాన్ తేజ, డార్విక్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆదిల్ అహ్మద్, జానకిరామ్, చరణ్, ఫాతిమ, సాయిఅక్షయ్, సీరాజుద్దీన్ సిల్వర్ మెడల్ సాధించగా, మరో ఎని మిది మంది క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆదివారం స్థానిక అకాడమీలో అభినందించారు.






## డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలి



మురుగునీటి కాలవలను పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

తాడేపల్లి, డిసెంబరు 31: ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో వెంటనే డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్, దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం నాయకులతో కలిసి గ్రామంలో రోడ్ల వెడల్పు పేరుతో పగులగొట్టిన రోడ్లను వారు పరిశీలించారు. రోడ్లు వెడల్పు చేసే క్రమంలో డ్రెయిన్లు నిర్మిస్తామని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు రోడ్లకు శంకుస్థాపన చేశారే తప్ప పనులు ప్రారంభించలేదన్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజి కాలువలు కట్టేందుకు రోడ్లు పగులగొట్టడంతో మహిళలు పరిసరాల నుంచి రోడ్డుపైకి వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్ల వెంబడి వ్యర్థపు నీరు మురుగునీరు చేరి దోమలు ప్రబలుతున్నాయని ప్రజలు వాఖ్యానిస్తున్నారు. పైగా వ్యర్థపు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడికక్కడి నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకునే నాధుడు లేడని, ప్రజలు అనారోగ్యం భారినపడుతున్నారని వ్యాఖ్యానించారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు కాజ వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి రంగారావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాకుమాను, డిసెంబరు 31 : నూతన సంవత్సరంలో మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని టీడీపీ రైతు విభాగపు ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, మండల అధ్యక్షుడు నువ్వల సునీల్‌చౌదరి, సంగం డెయిరి మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, మాజీ ఎంపీపీ నక్కల శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### మండలంలో ఆంక్షలు అమలు

మండలంలో శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకుని ఆంక్షలు అమల్లో ఉన్నాయని ఎస్‌ఐ రవీంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 12 గంటల నుంచి సోమవారం ఉదయం కూడా అమల్లో ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎవరైన నిబం ధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరైన అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం నిర్వహించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, దూషణలకు దిగినా, గొడవలు, అల్లర్లు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్‌ఐ హెచ్చరించారు.

# మూడు రాజధానుల హామీతో ఎన్నికలకు వెళ్లాలి

తాడికొండ, డిసెంబరు 31: రాష్ట్రంలో మూడు రాజధానులు నిర్మిస్తాననే హామీతో సీఎం జగన్మోహనరెడ్డి వచ్చే ఎన్నికల్లో ప్రచారం చేయాలని రైతులు, మహిళలు తెలిపారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా బిల్డ్ అమరావతి పేరిట తాడికొండ గ్రామంలో రైతులు, మహిళలు ఆదివారం నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ పతనం తారస్థాయికి చేరిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం మోసం చేశారన్నారు. రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని తెలిపారు. ఇసుక కొరత సృష్టించి పేద, మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా, కుల, మతాలకు అతీతంగా మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం రైతులు, మహిళలపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. మూడు ముక్కల రాజధానికి వ్యతిరేకంగా ఊరు వాడా కదిలిందన్నారు. రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయటంతో పాటు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్థం కోసం రాజధానిని మార్పు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. లాఠీ ఛార్జీలు, కేసులు, నిర్బంధాలు ఎదుర్కొని నిరసనలను కొనసాగిస్తున్నా రాజధాని రైతులు, మహిళలు చరిత్రలో నిలిచిపోతారన్నారు.



తాడికొండలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

## యువత రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలి

● లక్ష్యంతో దోస్త్, టీడీపీ ఆధ్వర్యంలో క్రీడాకిట్ల పంపిణీ


యువక్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో క్రీడా కిట్లను యువతకు అందిస్తున్న గూడూరు వెంకట్రావు, మిక్కిలినేని గాంధీ తదితరులు

దుగ్గిరాల, డిసెంబరు 31: మంగళగిరి నియోజకవర్గస్థాయిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న ఎంపీఎల్(మంగళగిరి ప్రీమియర్‌లీగ్), దోస్త్ ఆధ్వర్యంలో జరుగనున్న సంక్రాంతి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు యువతను ప్రోత్సహిస్తూ క్రీడా కిట్లను ఆదివారం అందించారు. దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ, ఇన్‌సాన్ గ్యాస్ ప్రతినిధి గడ్డె శ్రీనివాస్‌ల సహకారంతో దుగ్గిరాల, పరిసర గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ కిట్‌లను అందించారు. టీడీపీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి మహేష్, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్ష, కాకాబాబు, జంపాల నరేంద్ర, అంచా శ్రీను. లంకా ఫణిసోదరులు, కీర్తిప్రసాద్, పవన్, సాంబశివరావు, ప్రసాద్, బెజవాడ సాయి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిధాన్యాలపై అశ్రద్ధే అనారోగ్యానికి మూలం

● డాక్టర్ ఖాదర్‌వలి

వట్టిచెరుకూరు, డిసెంబరు 31: ప్రజలు అవసరాలను పక్కకు నెట్టి అనుకరణలకు ప్రాధాన్యతనిస్తూ బానిసలవ్వడం వల్లనే అనారోగ్యంతో పాటు వివిధ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. మండలంలోని పుల్లడిగుంటలో రైతునేస్తం ఫౌండేషన్ ఆవరణలో ఆదివారం సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అంశంపై 269వ అవగాహన సదస్సుకు డాక్టర్ ఖాదర్‌వలి ముఖ్యఅతిథిగా హాజరై పూర్వీకుల ఆహార అలవాట్లు, చిరుధాన్యాలను పక్కన పెట్టి ఇతర ఆహార ధాన్యాలపై మక్కువ చూపిస్తున్నారన్నారు. వీటి ఫలితమే అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఛత్తీస్‌ఘడ్ స్టేట్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు సీఈవో జేఏ చంద్రశేఖర్‌రావు, నాబార్డ్ డీడీ ఎం శరత్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ మాధురి, సేంద్రియ రైతులు శివనాగేశ్వరరావు, శబరీనాథ్, ప్రముఖులు తిరుపతిరావు, సీహెచ్ సూర్యనారాయణతో పాటు రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వై వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. వారికి కొర్ర విత్తనాలు, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.


ఔషధ మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ వై వెంకటేశ్వరరావు తదితరులు

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

వట్టిచెరుకూరు, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు వివిధ రూపాల్లో చేయూతనిస్తుందని ఎంపీడీవో రత్నం అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వట్టిచెరుకూరు, కారంపూడిపాడు గ్రామాల్లో సర్పంచు లు ఆరుమళ్ళ విజయ్‌కుమార్, చందు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీ డీవో రత్నం ముఖ్యఅతిథిగా హాజరై కేంద్ర పథకాలకు సంబంధించి శాఖల వారీగా డాక్టర్ శివాని, హౌసింగ్ ఏఈ బాబురావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీలు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కారంపూడిపాడులో సులభ పద్ధతిన మాగాణి, మెట్ట పైర్లలో మందులు పిచికారి చేసే యంత్రాలను ప్రయోగాత్మకంగా క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు.




దుగ్గిరాల శివాలయంలో సోమవారం ఉదయం ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాల గురించి తెలియజేసే ఫలకాన్ని ప్రజ్ఞానంద సరస్వతీ బాల స్వామి చేతుల మీదుగా ఆవిష్కరిస్తారని అర్చకులు యుగంధర్‌శర్మ తెలిపారు. (దుగ్గిరాల)

## కంటి వైద్య శిబిరానికి స్పందన


రోగులకు కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తాడికొండ, డిసెంబరు 31: శంకర కంటి ఆస్పత్రి సహకారంతో తాడికొండలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన లభించిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరి బండ్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం తాడికొండలోని సత్యసాయి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు 92మందికి శుక్లం ఆపరేషన్ చేయాలన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారికి జనవరి 1వ తేదీన ఉచిత బస్సును ఏర్పాటు చేసి ఆసుపత్రికి తీసుకువెళ్తారని, ఆపరేషన్ ఉచితంగా చేస్తారని తెలిపారు. వైద్య పరీక్ష లను శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మమ్మీత్ సింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు నూతక్కి యోహాను, షేక్ రఫీ, రెడ్డి సుబ్బారావు, కాశంశెట్టి పున్నారావు, ధనేకుల హరిబాబు, సీపీఎం నాయకులు చింతల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడం హర్షణీయం : జయభరత్‌రావు

పెదనందిపాడు, డిసెంబరు 31: గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరం నిర్వహించడం హర్షణీయం అని విద్యుత్ డైరెక్టర్ భరత్‌రావు అన్నారు. స్థానిక అశోక పాఠశాలలో ఆదివారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కొల్లా సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారుడు సాంబశివరావు(నవత) వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్యులు ఆకాంక్ష, రుతుజ్‌లు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 110 మంది శుక్లాలు గుర్తించారు. ఈ శిబిరాన్ని జయభరత్‌రావు ప్రారంభించి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కంటి వైద్యశిబిరాలు నిర్వహించి ఎంతో మందికి శుక్లాలకు చేయూత అందించిన దాత సాంబశివరావును పత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వైకే రామిరెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, సాంబశివరావు, సభ్యులు పోపూరి లక్ష్మీనారాయణ, గుడూరి వీరయ్య చౌదరి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పెదనందిపాడు, డిసెంబరు 31: ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం నాయకులు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ జనవరి 4 నుంచి గ్రూపు 2 హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంపని రామారావు, యానాదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ద్రోహి జగన్

తాడికొండ, డిసెంబరు 31: సీఎం జగన్మోహన్‌రెడ్డి గిరిజనులకు ద్రోహం చేశారని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తాడికొండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనాభివృద్ధి లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, సంక్షేమ పథకాలు, రుణాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చటానికి చంద్రబాబు సీఎంగా వస్తారన్నారు.



## బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన, గుంటూరు, నగరంపాలెం, 3వ లైను, డోర్.నెం. 26-11-1 కాపురస్తులు 1)అడ్డేపల్లి వెంకన్న గారి కుమారుడు సోమినాయుడు, వీరి భార్య అడ్డేపల్లి లక్ష్మీ రాజ్యం గారల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గుంటూరు, నగరం పాలెం కాపురస్తులు మంచాల దయానందం గారి కుమారుడు మంచాల జయరావు గారు వారియొక్క స్వార్జితపు ద్రవ్యముతో, గుంటూరు అర్.అగ్రహారం కాపురస్తులు 1)అబ్దుల్ గఫూర్ గారి భార్య అమీనాబీ, 2) పఠాన్ గఫూర్ ఖాన్ సాహెబ్ గారి భార్య, అబ్దుల్ గఫూర్ గారి కుమార్తె మునీరున్నీసా బేగం, 3) అబ్దుల్ రవూఫ్ గారి భార్య, అబ్దుల్ గఫూర్ గారి కుమార్తె ఖైరున్బీ వారల నుండి 3265/1975 నంబరు గల విక్రయ దస్తావేజు ద్వారా సదరు మంచాల జయరావు గారు కొనుగోలు చేసి, వారి స్వాధీన హక్కు భుక్తము లతో అనుభవిస్తున్న ఆస్తి నందు మునిసిపల్ ప్లాను అప్రూవల్ పొంది బిల్డింగు నిర్మాణము చేసి, మునిసిపల్ పన్నులు వగైరాలు చెల్లించుకొనుచూ అనుభవిస్తున్న దిగువ షెడ్యూలు ఆస్తిని వారు విక్రయించ దలచి బహిరంగపరచి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నిష్పేచీ ఆస్తి అని, దిగువ షెడ్యూలు ఆస్తి పైన ఏవిధమైన తనఖాలు, ఋణములు, హామీలు, కోర్టు వారి యొక్క జప్తులు లేవని, ఏవిధమైన దావాలు లేవని మాక్లయింట్లకు సదరు మంచాల జయరావు గారు తెలిపియున్నారు. మాక్లయింట్లు దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు సంసిద్ధులై సదరు మంచాల జయరావు గారితో విక్రయ ఖరారు పడియున్నారు. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన తనఖాలు, క్లయిములు, కోర్టు జప్తులు, దావాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగా మాకుగానీ, మాక్లయింట్లకు గానీ లిఖితపూర్వకముగా తెలియజేయగలరు. గడువు తేది లోగా ఎవరినుండి ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, ఆక్షేపణలు రానియెడల, తెలియజేయని ఎడల దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించి మాక్లయింట్లు సదరు మంచాల జయరావు గారికి పూర్తి ప్రతిఫలము చెల్లించి విక్రయ దస్తావేజు వ్రాయించుకొనగలరు. గడువు తేది తదుపరి వచ్చిన అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొనబడవు.

**షెడ్యూలు:** గుంటూరు డి॥ & సబ్.డి॥, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కన్నావారితోట, పాతవార్డు నెం.17, కొత్త వార్డు నెం.24, బ్లాక్ నెం.7, టి.యస్.నెం.214, డోర్.నెం.27-10-34 చ.గ.191 1/9లు స్థలము మరియు అందలి రెండు అంతస్తులు గల ఆర్.సి.సి.దాబా ఇంటికి **హద్దులు.** **తూర్పు:**మున్సిపల్ రోడ్డు, అ.26లు,**దక్షిణం:**షెడ్యూలు ఆస్తి గోడవెనుక ఆర్.డి.యస్. సత్యానందం గారి ఆస్తి, అ.66.10లు, **పడమర:** రోడ్డు, అ.26లు, **ఉత్తరం:** సైమన్ గారి ఆస్తి అ.65.6లు.

**పి. శ్రీనివాస చక్రవర్తి,** బి.కాం, బి.యల్.,
**జె. చంద్ర శేఖర్,** అడ్వకేట్స్, ఫ్లాట్ నెం. 402, గోకుల్ ఎలైట్,
డోర్.నెం.7-17-93, 4వ లైను, శ్రీనగర్,
గుంటూరు.సెల్: 9440308990, 9440308999

## న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీదేవి



తాడికొండ, డిసెంబరు 31: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 సంవత్సరంలో ప్రతి ఇంట సంతోషాలు వెల్లివిరియాలని కోరారు.

**వట్టిచెరుకూరు:** మండల ప్రజానీకానికి నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, ఇన్‌చార్జి బి.రామాంజనేయులు, ఎంపీడీవో రత్నం, తహసీల్దారు కె.నాసరయ్య, హౌసింగ్ ఏఈ బాబురావు, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి రజిని కార్యాలయంపై రాళ్ల దాడి

- అర్ధరాత్రి వేళ రాళ్లు రువ్విన గుర్తుతెలియని యువకులు
- ఘటనా ప్రాంతంలో పోలీసుల లాఠీచార్జ్
- పలువురిని అదుపులోకి తీసుకున్న పట్టాభిపురం పోలీసులు
- పచ్చ చొక్కా ధరించినందుకు అనుమానితుడిగా బుక్కైన ఓ వ్యక్తి

గుంటూరు, డిసెంబరు 31 : స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేయబోతున్న వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రి విడుదల రజిని కార్యాలయంపై గుర్తుతెలియని యువకులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి గుంటూరులో యువకులు గుంపులు, గుంపులుగా తిరుగుతూ హల్‌చల్ చేశారు. సాయిబాబా రోడ్డు సెంటర్ వద్ద మంత్రి రజిని పార్టీ కార్యాలయ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా వైసీపీ కార్యాలయం ఏర్పాటు చేయనుండటంపై టీడీపీ వర్గీయుల నుంచి పది రోజులుగా తీవ్ర అసహనం వ్యక్తమవుతూ ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత వైసీపీ కార్యాలయంపై రాళ్లు దాడి చేయటంతో భవనం అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పలువురి అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రాళ్లు రువ్విన యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. రాళ్ల దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మంత్రి రజిని పోలీసులను ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో రాళ్ల దాడికి పాల్పడిన వారికోసం పోలీసులు అర్ధరాత్రి సమయంలో వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో పచ్చ చొక్కా ధరించిన ఓ వ్యక్తి కుటుంబంతో కలసి అటు వైపుగా వెళుతుండటాన్ని గమనించి పోలీసులు అతనిని అనుమానితుడిగా భావించి అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తితోటి అతని కుటుంబ సభ్యులు న్నారన్న విషయాన్ని మరచి ఎంతో అమర్యాదగా, చొక్కా పట్టుకొని ఈడ్చుకుంటూ పోలీసు జీపు ఎక్కించుకొని స్టేషన్‌కు తీసుకు వెళ్లారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


గుర్తుతెలియని వ్యక్తుల రాళ్ల దాడిలో కార్యాలయ అద్దాలు ధ్వంసమైన దృశ్యం


పచ్చ చొక్కా ధరించిన వ్యక్తిని లాక్కెళుతున్న పోలీసులు


పలువురి యువకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పెదనందిపాడు, డిసెంబరు 31: ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం నాయకులు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ జనవరి 4 నుంచి గ్రూపు 2 హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంపని రామారావు, యానాదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడం హర్షణీయం

పెదనందిపాడు, డిసెంబరు 31: గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరం నిర్వహించడం హర్షణీయం అని విద్యుత్ డైరెక్టర్ భరత్‌రావు అన్నారు. స్థానిక అశోక పాఠశాలలో ఆదివారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కొల్లా సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారుడు సాంబశివరావు(నవత) వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్యులు ఆకాంక్ష, రుతుజ్‌లు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 110 మంది శుక్లాలు గుర్తించారు. ఈ శిబిరాన్ని జయభరత్‌రావు ప్రారంభించి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కంటి వైద్యశిబిరాలు నిర్వహించి ఎంతో మందికి శుక్లాలకు చేయూత అందించిన దాత సాంబశివరావును పత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వైకే రామిరెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, సాంబశివరావు, సభ్యులు పోపూరి లక్ష్మీనారాయణ, గుడూరి వీరయ్య చౌదరి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

● మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : మునిసిపల్ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆలపాటి సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కరోనా సమయంలో మునిసిపల్ కార్మికులు ప్రాణాలకు తెగించి పని చేసినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెత్తిమీద చేతులు పెట్టి ముద్దులు ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ప్రతి వర్గాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో రకాల పనులు వేస్తూ ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వలేరా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకోవడం అక్రమ కేసులు బనాయించడం తప్ప మరేం సాధించేమీ లేదన్నారు. అన్నివర్గాలకు కంటకంగా మారిన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మిక వర్గం ధృడనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, సుంకర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల మొర ఆలకించాలి...**

ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా కార్మికుల మొర ఆలకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మునిసిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారి ఆందోళనలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు షేక్ హుస్సేన్‌వలి, ములకా శివసాంబిరెడ్డి, బాబుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



















# మూడు రాజధానుల హామీతో ఎన్నికలకు వెళ్లాలి

తాడికొండ, డిసెంబరు 31: రాష్ట్రంలో మూడు రాజధానులు నిర్మిస్తాననే హామీతో సీఎం జగన్మోహనరెడ్డి వచ్చే ఎన్నికల్లో ప్రచారం చేయాలని రైతులు, మహిళలు తెలిపారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా బిల్డ్ అమరావతి పేరిట తాడికొండ గ్రామంలో రైతులు, మహిళలు ఆదివారం నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ పతనం తారస్థాయికి చేరిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం మోసం చేశారన్నారు. రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని తెలిపారు. ఇసుక కొరత సృష్టించి పేద, మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా, కుల, మతాలకు అతీతంగా మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం రైతులు, మహిళలపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. మూడు ముక్కల రాజధానికి వ్యతిరేకంగా ఊరు వాడా కదిలిందన్నారు. రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయటంతో పాటు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్థం కోసం రాజధానిని మార్పు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. లాఠీ ఛార్జీలు, కేసులు, నిబ్బందాలు ఎదుర్కొని నిరసనలను కొనసాగిస్తున్నా రాజధాని రైతులు, మహిళలు చరిత్రలో నిలిచిపోతారన్నారు.


తాడికొండలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

## యువత రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలి

● లక్ష్యంతో దోస్త్, టీడీపీ ఆధ్వర్యంలో క్రీడాకిట్ల పంపిణీ


యువక్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో క్రీడా కిట్లను యువతకు అందిస్తున్న గూడూరు వెంకట్రావు, మిక్కిలినేని గాంధీ తదితరులు

దుగ్గిరాల, డిసెంబరు 31: మంగళగిరి నియోజకవర్గస్థాయిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న ఎంపీఎల్(మంగళగిరి ప్రీమియర్‌లీగ్), దోస్త్ ఆధ్వర్యంలో జరుగనున్న సంక్రాంతి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు యువతను ప్రోత్సహిస్తూ క్రీడా కిట్లను ఆదివారం అందించారు. దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ, ఇన్‌సాన్ గ్యాస్ ప్రతినిధి గద్దె శ్రీనివాస్‌ల సహకారంతో దుగ్గిరాల, పరిసర గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ కిట్‌లను అందించారు. టీడీపీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి మహేష్, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్ష, కాకాబాబు, జంపాల నరేంద్ర, అంచా శ్రీను. లంకా ఫణిసోదరులు, కీర్తిప్రసాద్, పవన్, సాంబశివ రావు, ప్రసాద్, బెజవాడ సాయి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

వట్టిచెరుకూరు, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు వివిధ రూపాల్లో చేయూతనిస్తుందని ఎంపీడీవో రత్నం అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వట్టిచెరుకూరు, కారంపూడిపాడు గ్రామాల్లో సర్పంచులు ఆరుమళ్ళ విజయ్‌కుమార్, చందు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీ డీవో రత్నం ముఖ్యఅతిథిగా హజరై కేంద్ర పథకాలకు సంబంధించి శాఖల వారీగా డాక్టర్ శివాని, హౌసింగ్ ఏఈ బాబురావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీలు కేంద్ర ప్రభుత్వ పథ కాలను వివరించారు. ఈ సందర్భంగా కారంపూడిపాడులో సులభ పద్ధతిన మాగాణి, మెట్ట పైర్లలో మందులు పిచికారి చేసే యంత్రాలను ప్రయోగాత్మకంగా క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు.

## కంటి వైద్య శిబిరానికి స్పందన


రోగులకు కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తాడికొండ, డిసెంబరు 31: శంకర కంటి ఆస్పత్రి సహకారంతో తాడికొండలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన లభించిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్ర టరి బండ్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం తాడికొండలోని సత్యసాయి ఇంగ్లిష్ మీడి యం పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు 92మందికి శుక్లం ఆపరేషన్ చేయాల న్నారు. ఆపరేషన్ చేయించుకునే వారికి జనవరి 1వ తేదీన ఉచిత బస్సును ఏర్పాటు చేసి ఆసుపత్రికి తీసుకువెళ్తారని, ఆపరేషన్ ఉచితంగా చేస్తారని తెలిపారు. వైద్య పరీక్షలను శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మమ్మీత్ సింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు నూతక్కి యోహాను, షేక్ రఫీ, రెడ్డి సుబ్బారావు, కాశంశెట్టి పున్నారావు, ధనేకుల హరిబాబు, సీపీఎం నాయకులు చింతల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనుల ద్రోహి జగన్

తాడికొండ, డిసెంబరు 31: సీఎం జగన్మోహన్‌రెడ్డి గిరిజనులకు ద్రోహం చేశారని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తాడికొండలో ఏర్పాటు చేసి న విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనాభివృద్ధి లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, సంక్షేమ పథకాలు, రుణాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చటానికి చంద్రబాబు సీఎంగా వస్తారన్నారు.

## హామీలు నెరవేర్చకుండా అబద్ధాలా ?

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, డిసెంబరు 31: 'ఒక్కచాన్స్ ఇవ్వండి.. మీ బిడ్డగా అండగా ఉంటా.. రాజధానిని ప్రజలను అభివృద్ధిచేస్తా.. అక్కచెల్లెమలకు అన్నగా ఉంటూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తా.. నవరత్నాలు తీసుకువస్తున్నా ప్రజలందరికీ మంచిచేస్తా.. అధికారం చేపట్టిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు అండగా నిలుస్తా' అంటూ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి నేడు అమలు చేయమంటే 95 శాతం అమలు చేశానని పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. ఆదివారం తెనాలి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు 100 శాతం అమలు చేశానని చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ టీడీపీ, జనసేన పార్టీల నాయకులతో కలిసి ఆలపాటి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఇచ్చిన వాటిల్లో 85 శాతం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. నవరత్నాలు మేనిఫెస్టోపాదయాత్ర హామీలు 85శాతం అమలు చేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. బైబుల్, ఖురాన్, భగవద్గీతల కన్నా మేనిఫెస్టో గొప్పదని జగన్ చెప్పిన మాటలు ఆయన పాలనలో నీటిమూటలుగా మిగిలాయి. రాష్ట్రంలో ప్రతి పేదవాడిని అణగారిన వర్గాలను ఆదుకుంటామని చెప్పి మాట తప్పను మడమ తిప్పనంటూ చెప్పి కార్యాచరణలో మాత్రం గాలికి వదిలేశారు. అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలు, నవరత్నాల పేరుతో దోచుకోవటం జగన్‌కే సాధ్యమైంది. జగన్ పాలనలో రాష్ట్రంలో అరాచకత్వం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తాగడానికి నీరు దొరకడంలేదు కానీ మద్యం మాత్రం ఏరులైపారుతుంది. సొంత నియోజవర్గం పులివెందుల్లోనూ ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగన్ పాలనలో ఏ ఒక్క వర్గమైన సంతోషంగా ఉందా అని ప్రశ్నించారు. ఉల్లిగడ్డకు బంగాళదుంపకు తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో ఉండటం మనం చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఎస్సీ ఎస్టీ నిధులను కూడా పక్కదోవ పట్టించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యేలను మార్చడం కాదు నువ్వే పనికి రానివాడవని ప్రజలు త్వరలో తీర్పు చెప్పబోతున్నారని అన్నారు. పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, జనసేన హరిదాసు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో తెనాలి క్రీడాకారుల ప్రతిభ

● ఏడుగురికి బంగారు పతకాలు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : నేషనల్ ట్రేడిషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెనాలి తైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రతిభ చూపారు. రేపల్లెలో ఈ నెల 30న జరిగిన పోటీల్లో కేఎస్‌ఆర్ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు రసూల్, అభిరామ్, జ్యోతేంద్ర, సోమశేఖర్, మహిధర్, జాన్‌తేజ, డార్విక్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆదిల్ అహ్మద్, జానకిరామ్, చరణ్, ఫాతిమ, సాయిఅక్షయ్, సీరాజుద్దీన్ సిల్వర్ మెడల్ సాధించగా, మరో ఎనిమిది మంది క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆదివారం స్థానిక అకాడమీలో అభినందించారు. భాస్కరుని శ్రీనివాసరావు, కొత్త రామారావు, కోచ్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఔషధ మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ వై వెంకటేశ్వరరావు తదితరులు

## సిరిధాన్యాలపై అశ్రద్ధే అనారోగ్యానికి మూలం

● డాక్టర్ ఖాదర్‌వలి

వట్టిచెరుకూరు, డిసెంబరు 31: ప్రజలు అవసరాలను పక్కకు నెట్టి అనుకరణలకు ప్రాధాన్యతనిస్తూ బానిసలవ్వడం వల్లనే అనారోగ్యంతో పాటు వివిధ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. మండలంలోని పుల్లడిగుంటలో రైతునేస్తం ఫౌండే షన్ ఆవరణలో ఆదివారం సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అంశంపై 269వ అవగాహన సదస్సుకు డాక్టర్ ఖాదర్‌వలి ముఖ్యఅతిథిగా హజరై పూర్వీకుల ఆహర అలవాట్లు, చిరుధాన్యాలను పక్కన పెట్టి ఇతర ఆహా ర ధాన్యాలపై మక్కువ చూపిస్తున్నారన్నారు. వీటి ఫలితమే అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో చత్తీస్‌ఘడ్ స్టేట్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు సీఈవో జేఏ చంద్రశేఖర్‌రావు, నాబార్డ్ డీడీ ఎం శరత్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ మాధురి, సేంద్రియ రైతులు శివనాగేశ్వరరావు, శబరీనాథ్, ప్రముఖులు తిరుపతిరావు, సీహెచ్ సూర్యనారాయణతో పాటు రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వై వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొ న్నారు. వారికి కొర్ర విత్తనాలు, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాకుమాను, డిసెంబరు 31 : నూతన సంవత్సరంలో మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని టీడీపీ రైతు విభాగపు ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్‌చౌదరి, సంగం డెయిరి మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, మాజీ ఎంపీపీ నక్కల శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### మండలంలో ఆంక్షలు అమలు

మండలంలో శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకుని ఆంక్షలు అమల్లో ఉన్నాయని ఎస్‌ఐ రవీంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 12 గంటల నుంచి సోమవారం ఉదయం కూడా అమల్లో ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎవరైన నిబం ధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరైన అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం నిర్వహించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, దూషణలకు దిగినా, గొడవలు, అల్లర్లు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్‌ఐ హెచ్చరించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొల్లిపర, డిసెంబరు 31 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర సమీపంలో కృష్ణానదిలో ఏర్పాటు చేసిన గాలు మార్గాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైతులు సహకారంతో కృష్ణానదిలో గాలు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. గాలు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం వలన రైతులకు రవాణా ఖర్చు తగ్గుతుందన్నారు. కొల్లిపర నుంచి కృష్ణాజిల్లా వెళ్ళటానికి అతి దగ్గరగా ఉంటుందన్నారు. లంక రైతులకు కూడా ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి జొన్నల శివారెడ్డి, నాయకులు కల్లం వీరారెడ్డి, గుదిబండి మణిరెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, గుదిబండి జనార్ధనరెడ్డి, లంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబరు 31 : 2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మండలంలోని వల్లభాపురం, మున్నంగి, తూములూరు, అత్తోట, దావులూరు గ్రామాల్లోని దేవాలయాల్లో, సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



# డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలి


మురుగునీటి కాలవలను పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

తాడేపల్లి, డిసెంబరు 31: ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో వెంటనే డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్, దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం నాయకులతో కలిసి గ్రామంలో రోడ్ల వెడల్పు పేరుతో పగులగొట్టిన రోడ్ల ను వారు పరిశీలించారు. రోడ్లు వెడల్పు చేసే క్రమంలో డ్రెయిన్లు నిర్మిస్తామని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు రోడ్లకు శంకుస్థాపన చేశారే తప్ప పనులు ప్రారంభించలేదన్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ కాలువలు కట్టేందుకు రోడ్లు పగులగొట్టడంతో మహిళలు పరిసరాల నుంచి రోడ్డుపైకి వచ్చేందుకు నానా అవస్థ లు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్ల వెంబడి వ్యర్థపు నీరు మురుగునీరు చేరి దోమలు ప్రబలుతున్నాయని ప్రజలు వాఖ్యానిస్తున్నారు. పైగా వ్యర్థపు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడికక్కడి నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకునే నాధుడు లేడని, ప్రజలు అనారోగ్యం భారినపడుతున్నారని వ్యాఖ్యానించారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు కాజ వెంకటేశ్వరరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

కొల్లిపర, డిసెంబరు 31 : ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడి అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు ఆటలతో, పాటలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, అంగన్‌వాడీలందరికి సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్, అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు నిర్మలజ్యోతి, సీతమ్మ, డి. శివపార్వతీ, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవిలత తదితరులు పాల్గొన్నారు.













































నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు
నగరంలోని రహదారులపై యువత ఆనందోత్సాహం

# నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

- అర్ధరాత్రి పూజలతో కళకళలాడిన చర్చిలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

గుంటూరు, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిలలో అర్ధరాత్రి పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా అన్ని చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. నగరంతో పాటు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా చర్చిలలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆయా చర్చిలలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. ప్రపంచవ్యాప్తంగా సర్వ మానవాళి సుఖసంతోషాలతో శాంతియుతంగా సహజీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ ఆయా ఫాదర్స్ , పాస్టర్స్ ప్రత్యేకంగా పూజలో క్రీస్తును వేడుకున్నారు. అదేవిధంగా భక్తులు క్యాండిల్స్ వెలిగించి ఈ నూతన సంవత్సరం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ క్రీస్తును ఆరాధించారు.



**మ్యాంగో స్ట్రీట్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు**

స్థానిక ఎస్వీఎన్ కాలనీ 5వ లైన్‌లో గల మ్యాంగో స్ట్రీట్ తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి అద్దం పట్టింది., నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ మ్యాంగో స్ట్రీట్ వాసులంతా కలసి ముగ్గుల పోటీలు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి విందు ఆరగించారు. మ్యాంగో స్ట్రీట్ వాసులు సుమారు 200 మందికి పైగా ఒకే చోట చేరి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అర్ధరాత్రి సమయంలో నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎస్వీఎన్ కాలనీ 5వ లైనులో అటు ఎస్వీఎన్ కాలనీ, ఇటు జేకేసీ కాలేజీ రోడ్డు మధ్యలో ఉన్న ఈ వీధిని మాంగో స్ట్రీట్‌గా నామకరణం చేశారు. ముందుగా సీసీ రోడ్డు నిర్మించుకున్నారు. ఆ తరువాత రోడ్డు కిరువైపులా 200 మామిడి మొక్కలను నాటి వాటిని పెంచుతున్నారు. వీటితో పాటు పూజకు అవసరమైన పూల మొక్కలు, అలాగే ఉసిరి మొక్కలు నాటి వాటిని పెంచుతున్నారు. ఉసిరి మొక్కలకు పూజలు చేస్తూ హైందవ సంప్ర దాయాన్ని కాపాడుతూ వచ్చారు.



గుంటూరు నగరంలో యువత కేరింతలు







# దోపిడీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

- బంగారు ఆభరణాలు స్వాధీనం

గుంటూరు, డిసెంబరు31 : స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్‌లో ఇటీవల జరిగిన రెండు దోపిడీ కేసుల్లో ఓ మహిళతో సహా ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పిడుగురాళ్ళ లోని లెనిన్ నగర్ 7వ లైనుకు చెందిన కుంచపు దుర్గాప్రసాద్ (25), రాజీవ్‌గాంధీ నగర్ 10వ లైనుకు చెందిన బత్తుల అశోక్ కుమార్ అలియాస్ మ్యంబో, రాజీవ్ గాంధీ నగర్ 10వ లైనుకు చెందిన మున్నంగి ప్రియాంక లను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్ 8 వ లైన్ నందు నివాసం ఉండే చేగు శ్రీదేవి అను మహిళ, తాను ఉంటున్న ఇంటిలోనే "దేవి శారీస్ అండ్ రెడీమేడ్ డ్రెస్సెస్" అను పేరుతో బట్టల షాపు నడుపుకుంటూ జీవిస్తుంది. ఇదిలా ఉంటే ఈ నెల 8న మధ్యాహ్నం షుమారు 1.30 గంటల సమయంలో ఇద్దరు యువకులు షాప్ లోనికివచ్చి బట్టలు కొనుటకు వచ్చాము అని, బట్టలు చూపించమని చెప్పగా, సదరు శ్రీదేవి బట్టలు చూపించగా, వారు 1100 రూపాయలకు బట్టలు కొనుగోలు చేసి, ఆమెకు 1500 రూపాయలు ఇవ్వగా, ఆమె చిల్లర ఇవ్వడానికి ఇంట్లోకి వెళ్ళే సమయంలో వచ్చిన ఇద్దరు యువకులు ఆమె వెనుకనే ఇంటిలోనికి వెళ్ళారు. ఆమెను కొట్టి, ఆమె వద్ద ఉన్న డబ్బులు, ఒక జత చెవి పోగులు దొంగిలించుకు పోయారు. ఇదిలాఉంటే శ్రీనగర్ 7/7 వ లైన్ నందు నివాసం ఉండే మంగ ఆనంద బాల అనునామే అగ్రీకల్చర్ డిపార్ట్మెంట్ నందు పని చేసి ప్రస్తుతం రిటైర్ అయ్యి ఇంట్లో ఉంటుంది. కాగా ఈ నెల 22న షుమారు 3.00 గంటల సమయంలో ఇద్దరు యువకులు, ఒక మహిళ కలిసి ఆనందబాల ఇంటికి వచ్చి బోర్డ్ చూసి వచ్చాము అని, వారికి ఇల్లు అద్దెకు కావాలి అని, ఇల్లు చూపించమని కోరారు. సదరు ఆనంద బాల ఇల్లు చూపిస్తూ ఉండగా, ఇంతలో వచ్చిన ముగ్గురు తనపై దాడి చేసి, తనవద్ద ఉన్న.రెండు పేటల బంగారు సూత్రాల త్రాడు, బంగారు నల్లపూసల దండ, 2 బంగారు గాజులు,3 బంగారు ఉంగరాలు, ఇక సెల్ ఫోన్ దొంగిలించుకుని పోయారు. పై రెండు కేసులను సవాలుగా స్వీకరించిన అరండల్ పేట పోలీసులు కేసుదర్యాప్తును ప్రారంభించి, నిందితులను పట్టుకొని, వారి వద్ద నుండి చోరి సొత్తు స్వాధీన పరచుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కోర్ట్ వారి ఎదుట హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. కేసు చేదించిన పోలీస్ అధి కా రులు, సిబ్బం దిని ఎస్పీ అభినం దించి రివా ర్డులు ప్రక టించినట్లు సీఐ తెలిపారు.




## పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు మరో లింకు బస్సు

గుంటూరు, డిసెంబరు 31: విజయవాడ నుంచి చెన్నై వెళ్ళు పినాకినీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ కోసం తెనాలి రైల్వేస్టేషన్‌కు గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి మరో లింకు బస్సును అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఉదయం 4.40 గంటలకు గుంటూరు నుంచి తెనాలికి ట్రైన్ లింక్ సర్వీసు ఏర్పాటు చేశామని, దీనికి ప్రయాణీకుల ఆదరణ ఉండటంతో మరో అదనపు బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులు ఉదయం 4.30, 4.45 గంటలకు గుంటూరులో బయల్దేరి 5.25, 5.35 గంటలకు తెనాలి రైల్వే స్టేషన్‌కు చేరుతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



డైరీ,క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో పీ.శైలజ, ఏపీటీఎఫ్ నాయకులు

## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గుంటూరు(విద్య),డిసెంబరు 31: ఏపీటీఎఫ్ (1938) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ లను జిల్లా విద్యాశాఖాధికారి పీ.శైలజ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జే.విజయనంద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే నరసింహారావు, అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు వేలాంగణి రాజు, మేకల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి గణేష్, నగర అధ్యక్షుడు సాయి, మల్లికార్జున రావు, సీనియర్ నాయకులు కైలాస్‌నాథ్, భాను, మహిళా కార్యకర్తలు ఎం.సువర్ణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




శిల్పారామం వద్ద సెల్ఫీ దిగుతున్న తెలుగు యువత

## పది శాతం పనులకు నాలుగున్నరేళ్లా ?

- తెలుగు యువత నేత రావిపాటి సాయికృష్ణ

గుంటూరు,డిసెంబరు31(ఆంధ్రజ్యోతి): గుంటూరులో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన శిల్పారామం నిర్మాణంలో 10శాతం పనులు పూర్తి చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లు పట్టిందా? అంటూ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ప్రశ్నించారు. గుంటూరు ఇన్నర్ రింగురోడ్డులో వున్న శిల్పారామం వద్ద శనివారం తెలుగు యువత సెల్ఫీ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4.56 కోట్ల వ్యయంతో 90శాతం పనులు పూర్తి చేసిన శిల్పారామం నిర్మాణంలో మిగిలిన 10శాతం పనులు పూర్తిచేయడానికి వైసీపీ ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లు పట్టడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో గుత్తికొండ కిరణ్, నాగరాజు, నాగుల్, అనిల్, సాంబశివరావు, పీ.వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, కుమార్ బాబు, నవీన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ



సమావేశమైన బ్రాహ్మణ సంఘాల నాయకులు

## పశ్చిమ స్థానం బ్రాహ్మణులకు కేటాయించాలి

● బ్రాహ్మణ సంఘాల జేఏసీ నాయకులు

గుంటూరు, డిసెంబరు 31: ఎంతో చరిత్ర కలిగిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని బ్రాహ్మణ వర్గానికి కేటాయించాలని పలువురు బ్రాహ్మణ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించే పార్టీలకే వచ్చే ఎన్నికల్లో తమమద్దతు ఉంటుందని లేకుంటే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బ్రాడీపేటలోని ఓ హోటల్లో బ్రాహ్మణ సంఘం నేత ముత్తనపల్లి ప్రసాద్ నేతృత్వంలో చల్లా సుధాకర్, మన్నేపల్లి హనుమంతరావు శర్మ, బాలకృష్ణ పలువురు బ్రాహ్మణ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుంటూరు పశ్చిమ టిక్కెట్‌ను కాంగ్రెస్ హయాంలో గాదె వీరాంజనేయ శర్మ అనే బ్రాహ్మణ వర్గం వారికి కేటాయించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు తమను కరివేపాకులా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని , ఏమాత్రం సహించమన్నారు.



నృత్యాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

## వైభవంగా నృత్య కళాభారతి వార్షికోత్సవం

గుంటూరు(తూర్పు), డిసెంబరు31: స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్య విజ్ఞాన్ నాట్యాచార్యులు ఎస్.బాలు, నవ్యశ్రీ నిర్వహణలో నృత్యకళాభారతి వార్షికోత్సవాలు ఆదివారం వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ లీలామృతం అనే ఒక ప్రత్యేక అంశంతో పాటు అనేక అంశాలను అబ్బురపరిచే విధంగా శ్రీ కృష్ణుని బాల్యం నుంచి విశ్వరూపం వరకు విశేషంగా నృత్య రూపంలో ప్రదర్శించారు. మూషిక వాహన, లలిత హారతి, వినాయక కౌత్వం, చక్కనితల్లికి, శివతాండవం తదితర అంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. కుమారా సూర్యనారాయణ, గాత్రం, తిరునగరం ప్రభాకర్ మృదంగం, తిన్నలూరి శ్రీహరిబాబు కీబోర్డ్ తో సహకరించారు. కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, వై సీ పీ నాయకులు డొక్కా మాణిక్యవరప్రసాద్, వేగేశన ఫౌండేషన్ చైర్మెన్, వేగేశన నరేంద్రవర్మతో పాటు నాట్యాచార్యులు గురువు కాజా వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొని కళాకారులను అభినందించారు.

నూతన సంవత్సరం

## నూతన లక్ష్యాలు సాధిద్దాం

● టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం నూతన లక్ష్యాలు సాధిద్దామని టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. 2024 నూతన అంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆయన నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా డేగల మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకరమైన జీవితం గడపాలని డేగల ప్రభాకర్ ఆకాంక్షించారు.

## భూ వివాదాల పరిష్కారానికే పరిమితమవ్వాలి

● చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు



మాట్లాడుతున్న అంజనేయులు

గుంటూరు,డిసెంబరు 31: భూముల హక్కు కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయాలుండగా తాజాగా ప్రభుత్వం భూ సాధికారిక సంస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని దిఇండియన్ చాంబర్ అఫ్‌కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఆతుకూరి అంజనేయులు తెలిపారు. జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ సాధికారికసంస్థ భూ వివాదాల పరిష్కారానికే పరిమితం అయితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. భూ వివాదాలను భూ సాధికారిక సంస్థ వారం రోజులు లేదా నిర్ణీత కాలంలో పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భూ హక్కు కోసం సంస్థను ఏర్పాటు చేస్తే చిన్న, సన్నకారు రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సమావేశంలో చాంబర్ కార్యదర్శి అన్నా పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.





పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్

# ఓటమి భయంతోనే ఎమ్మెల్యేల మార్పు..

● 730 హామీలిచ్చి కేవలం 21 మాత్రమే అమలు..

● మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ధూళిపాళ్ల ధ్వజం

● 'హామీల అమలులో జగన్ 85 శాతం ఫెయిల్' పుస్తకావిష్కరణ

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే జగన్‌రెడ్డి ఎమ్మెల్యేల మార్పు అనే కొత్త రాజకీయ క్రీడకు తెరలేపాడని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. 'నవరత్నాలు, మ్యానిఫెస్టో అమలులో జగన్ 85 శాతం ఫెయిల్' పుస్తకాన్ని ఆయన పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌తో కలిసి ఆదివారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నవరత్నాలు, మేనిఫెస్టో అమలులు జగన్ 85శాతం విఫలమయ్యాడని ఆరోపించారు. తన వైఫల్యాలను ఎమ్మెల్యేల మీదకు నెట్టేసి, తనేదో గొప్పవాడినన్న భావన కల్పించాలని జగన్ విఫలయత్నం చేస్తున్నాడన్నారు. మద్యనిషేధం అమలు చేశాకే ఓట్లడుగుతానన్న జగన్‌రెడ్డి కేవలం మద్యం ఆదాయంతో రాష్ట్రాన్ని పాలిస్తున్నందుకు ఏం సమాదానం చెబుతుతాడని ప్రశ్నించారు. ప్రభుత్వ వైన్ షాపులు పెట్టి నాసిరకం మద్యాన్ని ఇష్టానుసారంగా అమ్ముతూ పేదల డబ్బుని డబ్బుని కొల్లగొట్టడమే కాకుండా, వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం తయారీదారు, అమ్మకందారు, వసూలుదారు అన్నీ జగనేనని ఆయన ఆరోపించారు. ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ గడప, గడపకు, ఊరూరుకి హామీలు ఇచ్చి, మొత్తంగా 730 హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక 21 హామీలు మాత్రమే అమలు చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం హామీలిచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. మ్యానిఫెస్టోను బైబిల్‌గా చెప్పుకునే జగన్‌రెడ్డి ఇప్పుడు ఆ బైబిల్‌నే తుంగలో తొక్కే పరిస్థితికి వచ్చాడని విమర్శించారు. రైతు భరోసా కౌలు ఇస్తామని కులాలవారీగా వారిని విభజించి చిచ్చు పెట్టిన గొప్ప ముఖ్యమంత్రి జగనేనన్నారు. జగన్ విశ్వసనీయతను పూర్తిగా కోల్పోయారు. బీసీలు, దళితులను జగన్‌రెడ్డి బానిసలుగా చూస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు టీడీపీతో కలిసి నడవడానికి సిద్ధంగా వున్నారన్నారు. కార్యక్రమంలో రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య, వేములకొండ శ్రీనివాస్, రావిపాటి సాయికృష్ణ, ఉప్పుటూరి పేరయ్య, దామచర్ల శ్రీనివాసరావు, రామారావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



పాటిబండ్ల సీతారామయ్య (సీబీఎస్ఈ) స్కూలులో పారాయణం చేస్తున్న భక్తులు

# భక్తిశ్రద్ధలతో లక్ష హనుమాన్ చాలీసా

● వేలాదిగా తరలివచ్చిన భక్తులు

గుంటూరు (కార్పొరేషన్), డిసెంబరు 31 : లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య (సీబీఎస్ఈ) స్కూలులో లక్ష హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి సీతారామయ్య హైస్కూలు గ్రౌండ్‌లో జీజేవీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో లక్ష హనుమాన్ చాలీసాను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన హనుమాన్ చాలీసా రాత్రి 11 గంటల వరక సాగింది. సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణం హనుమాన్ భక్తులతో నిండిపోయింది. వరుసగా గత 15 సంవత్సరాలుగా సీతారామయ్య హైస్కూల్ గ్రౌండ్‌లో లక్ష హనుమాన్ చాలీసాను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బొల్లేపల్లి సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## కోట్లు మింగేసిన వారికి కొలువులా ?

● మెప్మా అధికారుల పాత్రపై లోతైన విచారణ జరిపించాలి

గుంటూరు సిటీ, డిసెంబరు 31 : గుంటూరు నగరంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో కోట్లు మింగేసినవారికి కొలువులు ఎలా ఇస్తారని ప్రముఖ న్యాయవాది బాబుప్రకాష్ ప్రశ్నించారు .ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇద్దరు సిటీ మిషన్ మేనేజర్లు అక్రమాలకు పాల్పడటంతో సస్పెండ్ చేశారని తెలిపారు. వారికి మళ్లీ ఉద్యోగాలు ఇస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకరికి ఒంగోలులో, మరొకరికి నెల్లూరులో ఉద్యోగం ఇచ్చినట్లు తెలిపారు .రాష్ట్ర అధికారులు ఇటువంటి వారికి వంత పాడుతున్నారని ఆరోపించారు. ఆర్థిక పరమైన వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడినవారికి సరైన విచారణ లేకుండా ఉద్యోగాలు తిరిగి ఇవ్వటం కోర్టు ఉత్తర్వులను దిక్కరించటమేనని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో గుంటూరు మెప్మా ఉన్నత అధికారుల పాత్ర కీలకంగా ఉందన్నారు. వారి పైన కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విచారణ కోసం కలెక్టర్ ద్వారా నియమించబడిన అధికారులు నివేదికను త్వరగా సమర్పించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి కేవలం ఇంక్రిమెంట్ ఆపి పోస్టింగ్ ఇవ్వడం తీవ్ర విచారకరమన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

## ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గుంటూరు(విద్య),డిసెంబరు 31: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్ర ప్రదేశ్ (ఎస్టీయు) నూతన డైరీ, క్యాలెండర్‌ను నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోను, పాఠశాలల విద్య అభివృద్ధిలోనూ ఎస్టీయూ తనదైన శైలిలో ప్రత్యేక పాత్ర పోషిస్తుదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు, జిల్లా అధ్యక్షుడు డీ.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమల్ల ప్రసాదరావు ఇతర జిల్లా సంఘం నేతలు, మండల నేతలు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఏపీయూఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో..**

ఏపీయూఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ,క్యాలెండర్‌ను డీఈవో శైలజ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన జీవోలు, సర్వీస్‌రూల్స్ సెలవుదినాలు, చారిత్రక అంశాలు, వైజ్ఞానిక విషయాలు ఉంటాయని సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పీ.పద్మ తెలిపారు. ఇందులో నిక్షిప్తం చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బాలచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిస్టర్ రోజలిన్‌కు డాక్టరేట్ ప్రదానం

గుంటూరు(విద్య),డిసెంబరు 31: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యావిభాగంలో సెయింట్ జోసెఫ్ బీఈడీ కళాశాల పరిపాలనాధికారి సిస్టర్ ఏ.రోజ్‌లిన్‌కు డాక్టర్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూపరాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌమారుల ఆరోగ్య క్షేమాభివృద్ధిలో యోగా, వ్యాయామం ప్రభావం అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. వర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ జెఆర్ ప్రియదర్శిని పర్యవేక్షణలో రోజలిన్ పరిశోధన చేశారు. ఈసందర్భంగా రోజలిన్‌ను సెయింట్ జోసెఫ్ బీఈడీ కాలేజీ కార్యదర్శి డాక్టర్ థేరిసమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

గుంటూరు ఎంపీ సీటు

## మైనార్టీలకు కేటాయించాలి

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు పార్లమెంటు సీటును ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని టీడీపీ మైనార్టీ విభాగం నేతలు కోరారు. గుంటూరులోని చంద్రమౌళినగర్ ఏజో లైనులో ఆదివారం మైనార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ పలు తీర్మానాలుచేసింది. గుంటూరు పార్లమెంటు పరిధిలో ముస్లింలకు 3 లక్షల 30వేల ఓట్లు ఉన్నాయని, అందువల్ల గుంటూరు పార్లమెంటు సీటు ముస్లింలకు కేటాయించాలని కమిటీ తీర్మానించింది. ప్రతిముస్లిం ఓటు టీడీపీ వైపు మళ్లేలా మైనార్టీ విభాగం పనిచేయాలని, భవిష్యత్తుకు గ్యారంటీ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమంలో లాల్‌వజీర్, చిన్నబాజీ, బాజీ మాస్టర్, మోసిన్, కాలేషా, జాన్ సైదా, ఫారుక్ అహ్మద్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంతో మళ్లీ జీవించండి

● అవయవదానాన్ని ఆరోగ్యశ్రీ కింద తీసుకురావాలి

● డాక్టర్ రమణ యశస్వి

గుంటూరు( కార్పొరేషన్), డిసెంబరు 31 : మరణించినా అవయవ దానం ద్వారా జీవించగలమని ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ యశస్వి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దాక్షిణ్య సంస్థలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రమణ యశస్వీ మాట్లాడుతూ.. ప్రపంచంలో స్పెయిన్ దేశం అవయవ శరీర దానాలలో అగ్రభాగాన ఉందన్నారు. ఎలాంటి వ్యయం లేకుండా 80 సంవత్సరాల వరకు అవయవాలను దానం చేయవచ్చునన్నారు. బ్రెయిన్ డెత్ జరగగానే 6 గంటల్లోపు నేత్ర, గుండె దానాలను 12 గంటల లోపు ఊపిరితిత్తుల దానాలను 24 గంటల లోపు కాలేయము దానాన్ని 48 గంటల లోపు కిడ్నీలను దానం చేయవచ్చని వివరించారు. అవయవ దాన ప్రక్రియను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకుని వస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రాణం పోయిన తర్వాత కూడా జీవించగలం అని ఇతరులకు ఉపయోగపడగలమని వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవాణా జాయింట్ కమిషనర్ డాక్టర్ బీ.శ్రీకృష్ణవేణి ప్రసంగిస్తూ గతంలో మూడు రకాల అంగవైకల్యాలు మాత్రమే ఉండేవని నేడు 22 రకాలకు విస్తరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలై యాక్సిడెంట్లకు గురవుతున్నారని తెలిపారు. భారతదేశంలో అవయవదానాలు తక్కువ స్థాయిలో జరుగుతున్నాయని మానవత లాంటి సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ అవయవదానాన్ని మహా ఉద్యమంగా మార్చాలని పేర్కొన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాలో 0.65 మంది మాత్రమే అవయవ దానం చేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల కిడ్నీల దాతల అవసరం ఉండగా కేవలం ఎనిమిది వేల కిడ్నీ దాతలు మాత్రమే ముందుకు వస్తున్నారని వివరించారు. 80 వేల లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరం ఉంటే 1800 మాత్రమే జరుగుతున్నాయన్నారు.

మానవతా చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ.. మానవతా బహుముఖ కార్యక్రమాల ద్వారా గుంటూరు నగరంలో పేద ప్రజలకు తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మానవత సభ్యులు ఈరోజు 50 మంది నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందన్నారు. మూఢ విశ్వాసాలను అపోహలను జయించి అవయవదానాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మానవతా అధ్యక్షుడు పూతోట విమల కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దాక్షిణ్య సంస్థ వ్యవస్థాపకులు టీవీ రావు, శంకర నేత్రాలయ డాక్టర్ సుస్మిత, మానవత కార్యదర్శి వర్ర సుబ్రహ్మణ్యం ,కోశాధికారి సాయిరాం, నేత్ర అవయవ శరీర దానాల కమిటీ చైర్మన్ తూనుగుంట్ల సుందర రామయ్య మానవతా మెడికల్ క్యాంప్ చైర్మన్ టీ.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రమణ యశస్వి

కనుల పండువగా

## సీతారాముల సామ్రాజ్య పట్టాభిషేకం

గుంటూరు(తూర్పు),డిసెంబరు31: స్థానిక సంపత్‌నగర్ శ్రీ రామనామ క్షేత్రంలో రామనామక్షేత్ర గౌరవ అధ్యక్షుడు పోలిశెట్టి హరిప్రసాద్, ట్రస్టీస్ రాగం వెంకటలీలాసుందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 97వ రామకోటి మహోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు విశేషంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా క్రోసూరి మురళీ కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకుల నిర్వహణలో రామ పట్టాభిషేకం సందర్భంగా హోమం, విశ్వక్సేన ఆరాధన ఇతర పూజాకార్యక్రమాలు, 108 కలశాలతో అభిషేకం, పంచామృతాలతో తిరుమంజన సేవ నిర్వహించారు. అనంతరం రామచంద్రునికి కిరీటధారణ, పుష్పాభిషేకంతో పట్టాభిషేకమహోత్సవం వేడుకగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



శ్రీరామ పట్టాభిషేకంను నిర్వహిస్తున్న వేదపండితులు





మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు

## ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రంగా 'యూటీఎఫ్'

● యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు

గుంటూరు(విద్య),డిసెంబరు 31: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు యూటీఎఫ్ ఉద్యమ కేంద్రంగా నిలిచిందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మరింత ఉధృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం కోసం యూటీఎఫ్ కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ.ఆదిలక్ష్మి, ఎం.కళాదర్, రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏ.ఎస్. కుసుమకుమారి సీనియర్ నాయకులు వీ.విశ్వనాదం, కేవీఎఎస్ దుర్గారావు, ప్రభుదాస్ .ఎన్. తాండవకృష్ణ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్, మల్లేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎస్. కుమార్‌రాజా, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు జిల్లా గౌరవ అధ్యక్షుడు పీవీ.శ్రీనివాసరావు సహాధ్యక్షులు టీ.వెంకటేశ్వర్లు ఎల్.శివపార్వతి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న దేవానందరెడ్డి

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి

● రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి

గుంటూరు(విద్య),డిసెంబరు 31: పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనను అందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక నగరాలు నవీన పాఠశాల 44వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా దేవానందరెడ్డి మాట్లాడుతూ.. విద్యా బోధనలలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఆ మార్పులకనుగుణంగా విద్యార్థులను బోధనతో పాటు కంప్యూటర్, ఇంగ్లీషు, క్రీడలు సాంస్కృతిక అంశాలలో ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ ఏరువ చిన్నపరెడ్డి, కో చైర్మన్ వై.చిన్నమ్మ, ప్రధానోపాధ్యాయులు వై.నవీన్‌రెడ్డి మాధవి, ఆనందరెడ్డి సునీత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు

## విశ్రాంత పోలీసుల సంక్షేమానికి కృషి

● ఏపీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాళహస్తి

గుంటూరు, డిసెంబరు 31: రాబోయే కొత్త సంవత్సరంలో కొత్త ప్రణాళికలతో ముందుకు సాగుతూ రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ అదనపు ఎస్పీ కాళహస్తి సత్యనారాయణ తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లోనున్న నంది ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ అదనపు ఎస్పీ వెల్లంకి లక్ష్మీనారాయణరావు కేక్ కట్ చేశారు. కొత్త సంవత్సరంలో సమాజంలో అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యుడు వీ.లక్ష్మీనారాయణను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్స్‌తో అనారోగ్యం

గుంటూరు, డిసెంబరు31: జంక్ ఫుడ్స్‌తో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, సరైన ఆహారపు అలవాట్లు అలవర్చురోవాలని న్యూరాల జిస్టు డాక్టర్ పవన్ ప్రజలకు సూచించారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆరోగ్యసభలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో జంక్ ఫుడ్స్‌తో పాటు అనేక అనారోగ్యకరమైన ఆహారాలతో ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. మనం పనిచేసే దానిని బట్టి ఆహారం తీసుకోవాలని, సమతుల ఆహారం తింటేనే మంచిదన్నారు. ఊబకాయం నరాల సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని ఎటువంటి సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించటం మంచిదని డాక్టన్ పవన్ సూచించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ముప్పాళ్ళ ప్రసాదరావు, ఫణికుమార్, భవన్నారాయణ తదితరులున్నారు.

ఎమ్మెల్యే కటౌట్ లైటింగ్ పనుల్లో

## కార్పొరేషన్ వాహనం

● సామాజిక మాధ్యమాల్లో వైరల్..



కార్పొరేషన్ వాహనం ఉపయోగించి ఎమ్మెల్యే ముస్తఫా కటౌట్‌కు లైటింగ్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

గుంటూరు, డిసెంబరు 31: ఎమ్మెల్యే కటౌట్‌కు నగరపాలక సంస్థ వాహనంతో లైటింగ్ వేయటంపై ఆ ఫోటోలు ఆదివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవటంతో సామాన్య ప్రజలు నోరెళ్ళబెట్టాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా, ఆయన కుమార్తె నూరిఫాతిమా, సీఎం జగన్ ఫోటోలతో గుంటూరు బస్టాండ్ రోడ్డులోని కార్యాలయం ఎదుట భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. కటౌట్‌కు లైటింగ్ ఏర్పాటు చేసేందుకు నగరపాలక సంస్థకు చెందిన వాహనాన్ని వినియోగించారు. ప్రభుత్వ వాహనాలను స్వప్రయోజనాలకు వినియోగించటంపై ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తు న్నాయి. తాజాగా ఈఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.